रजिस्ट्री सं. डी-२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య. డి-221

मूल्य रू. १५-००
Price Rs. 15-00
మూల్యము : రూ. 15-00

भारत का राजपत्र
The Gazette of India
భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १. | नई दिल्ली | गुरुवार | ७ अगस्त, २०२५ | श्रावण | खंण्ड ३२ |
| No.1 | New Delhi | Thursday | 7 August, 2025 | Shravana | Vol. 32 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | గురువారము | 7 ఆగస్టు, 2025 | శ్రావణ | సంపుటము 32 |

MINISTRY OF LAW AND JUSTICE
(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 3rd July, 2025

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Conservation of Foreign Exchange and Prevention of Smuggling Activities Act, 1974 [Act No.52 of 1974], (2) The Coal Mines (Special Provisions) Act, 2015 [Act No.11 of 2015], (3) The National Commission for Indian System of Medicine Act, 2020 [Act No.14 of 2020], (4) The National Institutes of Food Technology, Entrepreneurship and Management Act, 2021 [Act No.19 of 2021] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

(శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) విదేశీ మారకద్రవ్యము సంరక్షణ మరియు దొంగ రవాణా కార్యకలాపముల నివారణ చట్టము, 1974 (1974లోని 52వ చట్టము), (2) బొగ్గు గనుల (ప్రత్యేక నిబంధనలు) చట్టము, 2015 (2015లోని 11వ చట్టము), (3) భారతీయ వైద్య విధాన జాతీయ కమీషను చట్టము, 2020 (2020లోని 14వ చట్టము), (4) ఆహార పదార్థ సాంకేతికత, వ్యవస్థాపకత మరియు నిర్వహణ జాతీయ సంస్థల చట్టము, 2021 (2021లోని 19వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# బొగ్గు గనుల (ప్రత్యేక నిబంధనలు) చట్టము, 2015
## (2015లోని 11వ చట్టము)

**(2015, మార్చి 30)**

**బొగ్గు గనుల త్రవ్వక కార్యకలాపాలు మరియు బొగ్గు ఉత్పత్తి నిరంతరం కొనసాగేలా చూడడానికి మరియు జాతీయ ప్రయోజనాల దృష్ట్యా దేశ అవసరమునకు అనుగుణంగా బొగ్గు వనరుల పూర్తి స్థాయి వినియోగమును ప్రోత్సహించే దృష్టితో బొగ్గు గనుల కేటాయింపు మరియు విజేతలయిన వేలంపాటదారులు మరియు కేటాయింపు పొందిన వారికి గనుల త్రవ్వకపు లీజులతోసహా భూమి మరియు గనుల మౌలిక సదుపాయాల కల్పనలో మరియు వాటిపై హక్కు, అధికారం మరియు ప్రయోజనాన్ని సంక్రమింప చేయుటకు మరియు అందుకు సంబంధించిన లేదా అనుషంగికమైన విషయముల కొరకును నిబంధించుటకైన చట్టము.**

సర్వోన్నత న్యాయస్థానము 2014, సెప్టెంబరు 24వ తేదీగల ఉత్తరువుతో పాటు 2014, ఆగస్టు 25వ తేదీగల తన తీర్పు ద్వారా బొగ్గు బ్లాకుల కేటాయింపును రద్దుచేసి అట్టి బొగ్గు బ్లాకులకు సంబంధించి ఆదేశాలను జారీ చేసినందుననూ మరియు సదరు ఆదేశాలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వము సదరు ఉత్తరువును అమలు చేయడానికై సత్వర చర్యను చేపట్టవలసి ఉన్నందుననూ;

మరియు, దేశ విద్యుత్ భద్రతను దృష్టిలో ఉంచుకొని విజేతలైన వేలంపాటదారులకు మరియు కేటాయింపు చేయబడిన వారికి బొగ్గు గనులను కేటాయించడానికై కేంద్ర ప్రభుత్వమునకు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సత్వర చర్యను తీసుకొనవలసిన ఆవశ్యకత ఉన్నందుననూ మరియు దేశాభివృద్ధి కొరకు ప్రధానమైన ఉక్కు, సిమెంటు మరియు విద్యుత్తు ప్రయోజకతల వంటి కీలక రంగాలపై చూపే ఏదేని ప్రభావమును తగ్గించుటకునూ;

మరియు, ప్రజాహిత ఆవశ్యకమైనట్టి చట్టము ద్వారా కేంద్ర ప్రభుత్వ నియంత్రణ క్రింద అట్టి క్రమబద్ధీకరణ మరియు అభివృద్ధిని పార్లమెంటుచే ప్రఖ్యానించిన మేరకు గనులు మరియు ఖనిజాభివృద్ధి క్రమబద్ధీకరణ కొరకు సంవిధానపు ఏడవ అనుసూచి 1వ జాబితాలోని 54వ నమోదు క్రింద శాసనము చేయుటకు పార్లమెంటుకు సమర్థత ఉన్నందుననూ;

భారత ప్రజారాజ్యపు అరవై ఆరవ సంవత్సరములో పార్లమెంటు ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

## అధ్యాయము - I
## ప్రారంభిక

1. (1) ఈ చట్టమును బొగ్గు గనుల (ప్రత్యేక నిబంధనలు) చట్టము, 2015 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది భారత దేశమంతటికిని విస్తరించును.

(3) ఇది 2014, అక్టోబరు 21వ తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించవలెను.

కేంద్ర చర్య ఆవశ్యకత విషయమై ప్రఖ్యాపన.

2. అనుసూచి-I లోని బొగ్గు గనుల అభివృద్ధి మరియు పూర్తి స్థాయిలో వినియోగించుటకై నిరంతర ప్రాతిపదికపై బొగ్గును వెలికితీయడం కొరకు కేంద్రం చర్య తీసుకొనవలెనని, ప్రజా ప్రయోజనం దృష్ట్యా ఇది ఆవశ్యకమైనదని ఇందు మూలముగా ప్రఖ్యానము చేయడమైనది.

నిర్వచనములు.

3. (1) ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,-

(ఎ) "అదనపు సుంకము" అనగా వెలికితీసిన బొగ్గు మెట్రిక్ టన్ను ఒక్కింటికి రెండు వందల తొంభై ఐదు రూపాయలుగా నెం. 120/2012 రిట్ పిటిషను (క్రిమినలు)లో సర్వోన్నత న్యాయస్థానము నిర్ధారించిన అదనపు సుంకము అని అర్థము;

(బి) "కేటాయింపు ఉత్తరువు" అనగా 5వ పరిచ్ఛేదము క్రింద జారీ చేయబడిన కేటాయింపు ఉత్తరువు అని అర్థము;

(సి) ఈ క్రింది వాటికి సంబంధించి "నిర్ణీతమైన తేదీ" అనగా, నెం. 120/2012 రిట్ పిటిషను (క్రిమినలు)లో 2014, సెప్టెంబరు 24వ తేదీన జారీ చేయబడిన సర్వోన్నత న్యాయస్థానపు ఉత్తరువును పురస్కరించుకొని;

(i) అనుసూచి-II లోని బొగ్గు గనులు మినహా అనుసూచి-I లోని బొగ్గు గనులకు గాను, లోగడ కేటాయింపు పొందిన వ్యక్తులకు బొగ్గు బ్లాకుల కేటాయింపు రద్దయిన తేదీ అయిన 2014, సెప్టెంబరు 24వ తేదీ; మరియు

(ii) అనుసూచి-II లోని బొగ్గు గనులకు గాను, లోగడ కేటాయింపు పొందిన వ్యక్తులకు బొగ్గు బ్లాకుల కేటాయింపు రద్దగు తేదీ అయిన 2015, ఏప్రిల్ 1వ తేదీ.

(డి) "బ్యాంకు" అనగా ఆర్థిక సంపదలకు భద్రత కల్పన, పునర్ నిర్మాణము మరియు వడ్డీ పూచీ అమలు చట్టము, 2002 (2002లోని 54వది)లోని ఖండం (సి)లో ఒసగబడిన అర్థమునే కలిగియుండవలెను;

(ఇ) "బొగ్గు త్రవ్వక కార్యకలాపాలు" అనగా బొగ్గును పొందు నిమిత్తం చేపట్టిన ఏదేని కార్యకలాపము అని అర్థము;

(ఎఫ్) "కంపెనీ" అను పదము కంపెనీల చట్టము, 2013 (2013లోని 18వది)లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (20)లో ఒసగబడిన అర్థమునే కలిగియుండవలెను;

(జి) "కార్పొరేషను" అను పదము కంపెనీల చట్టము, 2013 (2013లోని 18వది)లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (11)లో ఒసగబడిన అర్థమునే కలిగియుండవలెను;

(హెచ్) "ఆర్థిక సంస్థ" అను పదములు ఆర్థిక సంపదలకు భద్రత కల్పన, పునర్ నిర్మాణము మరియు వడ్డీ పూచీ అమలు చట్టము, 2002 (2002లోని 54వది)లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (ఎమ్)లో ఒసగబడిన అర్థమునే కలిగియుండవలెను;

(ఐ) "ప్రభుత్వ కంపెనీ" అను పదములు కంపెనీల చట్టము, 2013 (2013లోని 18వది)లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (45)లో ఒసగబడిన అర్థమునే కలిగియుండవలెను;

(జె) "గని మౌలిక సదుపాయములు" అను పదములలో సివిలు పనులు, వర్క్ షాపులు, కదలని బొగ్గుతీసే పరికరములు, ఫౌండేషనులు, గట్లు, పేవ్‌మెంట్లు, విద్యుత్ వ్యవస్థలు, సమాచార వ్యవస్థలు, సహాయ కేంద్రాలు, సైటు పరిపాలక కార్యాలయములు, బిగించిన అమరింపులు, బొగ్గు హ్యాండ్లిగ్ ఏర్పాట్లు, క్రషింగ్ మరియు కన్వేయింగు వ్యవస్థలు, రైల్వే సైడింగులు, గుంటలు, గని గోతులు, ఏటవాలు స్థలములు, భూగర్భ రవాణా వ్యవస్థలు, ఈడ్చుకెళ్లే సాధనములు (చర పరికరములు మినహా అయితే దానికి చెందిన శాశ్వత ప్రయోజన అనుభవం కొరకు దానిని భూమిలో పాతి పెట్టిననే తప్ప), అడవుల పెంపకం కొరకు హద్దులను నిర్ణయించబడిన భూమి మరియు సంబంధిత చట్టము క్రింద బొగ్గు గనులను త్రవ్వే కార్యకలాపాల కారణంగా నష్టానికి గురైన వ్యక్తుల పునరావాసం మరియు పునఃస్థాపన కొరకు భూమివంటి బొగ్గు గనులను త్రవ్వే కార్యకలాపముల కొరకు ఉపయోగించు ప్రత్యక్ష ఆస్తుల వంటి గని మౌలిక సదుపాయములు చేరివుండును;

(కె) "నామనిర్దేశము చేయబడిన ప్రాధికార సంస్థ" అనగా 6వ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడిన ప్రాధికార సంస్థ అని అర్థము;

(ఎల్) "అధిసూచన" అనగా అధికారిక రాజపత్రములో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము;

(ఎమ్) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(ఎన్) "లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి" అనగా 1993 మరియు 2011 మార్చి 31 మధ్య బొగ్గు గనులు కేటాయించబడి, నెం120/2012 రిట్ పిటిషను (క్రిమినల్)కు ముందు మరియు అది పెండింగుగా ఉన్న సమయంలోను కేటాయింపు రద్దు చేయబడదగు కేటాయింపులతో సహా, 2014 ఆగష్టు 25వ తేదీన సర్వోన్నత న్యాయస్థానము ఇచ్చిన తీర్పు మరియు 2014, సెప్టెంబరు 24వ తేదీన ఇచ్చిన ఉత్తరువును పురస్కరించుకొని కేటాయింపులు రద్దు కాబడి, అనుసూచి-I లోని బొగ్గు గనులకు చెందివుండి అందులో జాబితాగా వ్రాయబడిన లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి అని అర్థము.

**విశదీకరణ :** అనుసూచి-I బొగ్గు గనులకు చెందిన అట్టి కేటాయింపు దరిమిలా, మూడవ పార్టీ పేరున గని త్రవ్వకపు కౌలును వ్రాసి ఇచ్చినపుడు, మూడవ పార్టీ లోగడ కేటాయింపు పొందిన వ్యక్తిగా భావించబడవలెను;

(ఓ) అనుసూచి అనగా ఈ చట్టమునకు అనుబంధించబడిన అనుసూచి అని అర్థము;

(పి) అనుసూచి-I బొగ్గు గనులు అనగా;

(i) నెం. 120/2012 రిట్ పిటిషను (క్రిమినలు)కు ముందు మరియు అది పెండింగుగా ఉన్న సమయంలోనూ రద్దు చేయబడదగు కేటాయింపులతో సహా 2014, ఆగష్టు 25వ తేదీగల తీర్పు మరియు 2014, సెప్టెంబరు 24వ తేదీగల ఉత్తరువు ద్వారా కేటాయింపు రద్దు చేయబడిన అన్ని బొగ్గు గనులు మరియు బొగ్గు బ్లాకులు;

(ii) లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి ఆర్జించిన బొగ్గుతో ఉన్నట్టి భూమి మరియు పూర్వ కేటాయింపుదారు ఆర్జించి, బొగ్గు గని త్రవ్వక కార్యకలాపముల కొరకు ఉపయోగించబడునట్టి బొగ్గు గనులలో లేదా వాటికి ఆనుకొని ఉన్న అన్ని భూములు;

(iii) ఖండము (జె)లో నిర్వచించబడినట్లుగా ఏదేని ప్రస్తుతమున్న గని మౌలిక సదుపాయములు అని అర్థము;

(క్యూ) "అనుసూచి-II బొగ్గు గనులు" అనగా 2014, సెప్టెంబరు 24వ తేదీన చేసిన సర్వోన్నత న్యాయస్థానపు ఉత్తరువుకు సంబంధించిన బొగ్గు గనులయినట్టి అనుసూచి-IIలో జాబితాగా వ్రాయబడిన నలభై రెండు అనుసూచి-I బొగ్గు గనులు అని అర్థము;

(ఆర్) "అనుసూచి-III బొగ్గు గనులు" అనగా, అనుసూచి-IIIలో జాబితాగా వ్రాయబడిన ముప్పై రెండు అనుసూచి-I బొగ్గు గనులు లేదా 7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద అధిసూచించబడునట్టి ఏవేని ఇతర అనుసూచి-I బొగ్గు గనులు అని అర్థము;

(ఎస్) "హామీ ఇవ్వబడిన రుణదాత" అనే పదములు ఆర్థిక సంపదలకు భద్రత కల్పన, పునర్ నిర్మాణము మరియు హామీ వడ్డీ అమలు చట్టము, 2002(2002లోని 54వది) లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (జడ్‌డి)లో ఒసగబడిన అర్థమునే కలిగివుండవలెను;

(టి) "హామీ ఇవ్వబడిన అప్పు" అను పదములు ఆర్థిక సంపదలకు భద్రత కల్పన, పునర్ నిర్మాణము మరియు హామీ వడ్డీ అమలు చట్టము, 2002 (2002లోని 54వది)లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (జెడ్‌ఇ)లో ఒసగబడిన అర్థమునే కలిగి ఉండవలెను;

(యు) "హామీ వడ్డీ" అను పదములు ఆర్థిక సంపదలకు భద్రత కల్పన, పునర్ నిర్మాణము మరియు హామీ వడ్డీ అమలు చట్టము, 2002 (2002లోని 54వది)లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (జెడ్‌ఎఫ్)లో ఒసగబడిన అర్థమునే కలిగివుండవలెను;

(వి) "నిర్దిష్ట అంతిమ ఉపయోగము" అనగా ఈ క్రింది అంతిమ ఉపయోగములలో ఏదైనా అని అర్థము మరియు "నిర్దిష్ట చివరి వాడకందారు" అనే పదబంధమును దాని వ్యాకరణ సంబంధిత మార్పులతో ఆ ప్రకారంగా అర్థం చేసుకొనవలెను,-

(i) ఇనుము మరియు ఉక్కు ఉత్పత్తి;

(ii) నిర్బంధ ఉపయోగం నిమిత్తము విద్యుత్తు ఉత్పాదనతో సహా విద్యుత్తును ఉత్పత్తి చేయుట;

(iii) గని నుండి తీసిన బొగ్గును కడుగుట;

(iv) సిమెంటు;

(v) కేంద్ర ప్రభుత్వం అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టి ఇతర అంతిమ ఉపయోగము;

(డబ్ల్యు) "నిహిత ఉత్తరువు" అనగా 8వ పరిచ్ఛేదము క్రింద జారీ చేయబడిన నిహిత ఉత్తరువు అని అర్థము.

(2) ఈ చట్టములో ఉపయోగించబడి మరియు నిర్వచించబడనట్టి, కానీ బొగ్గును కలిగివున్న ప్రాంతముల (సేకరణ మరియు అభివృద్ధి) చట్టము 1957 (1957లోని 20వది), గనులు మరియు ఖనిజముల (అభివృద్ధి మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 1957 (1957లోని 67వది) మరియు బొగ్గు గనుల (జాతీయకరణ) చట్టము, 1973 (1973లోని 26వది) వాటి క్రింద చేయబడిన ఏవేని నియమములు లేదా నిబంధనలతో సహా వాటిలో నిర్వచించబడినట్టి పదములు, పదబంధములు ఆ చట్టములలో వరుసగా వాటికి ఈయబడిన అర్థములనే కలిగియుండవలెను.

## అధ్యాయము - II

## వేలం మరియు కేటాయింపు

వేలంలో పాల్గొనడానికి అర్హత మరియు ఫీజు చెల్లింపు.

4. (1) 5వ పరిచ్ఛేదములోని నిబంధనలకు అధ్యధీనమై, విహితపరచబడునట్టి నియమముల ప్రకారము మరియు ఐదు కోట్ల రూపాయలకు మించని ఫీజు చెల్లింపుపై బహిరంగ వేలం ద్వారా అనుసూచి-I బొగ్గు గనులను కేటాయించవలెను.

(2) భూ పరిశీలనకు అనుమతి, కనుగొనబడిన లైసెన్స్ లేదా గనుల త్రవ్వకం కౌలును మంజూరు చేయు నిమిత్తం [1][లేదా బొగ్గు విషయంలో, కనుగొనబడిన లైసెన్స్ సహిత గనుల త్రవ్వకం] విహితపరచబడిన విధంగా, అట్టి నిబంధనలు మరియు షరతులపై పోటీపడగల వేలంపాట ద్వారా ఈ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (3) మరియు 5వ పరిచ్ఛేదములోని నిబంధనలకు అధ్యధీనమై కేంద్ర ప్రభుత్వము వేలం ద్వారా ఈ క్రింది కంపెనీలలో దేనినైనా ఎంపిక చేయవచ్చును-

---

1. 2020లోని 2వ చట్టపు 10వ పరిచ్ఛేదము ద్వారా "బొగ్గును కలిగివున్న ఏదేని ప్రాంతమునకు సంబంధించి"కు బదులుగా ఉంచబడినది (10-1-2020 నుండి అమలులోనికి వచ్చును)

(ఎ) ఒక ప్రభుత్వ కంపెనీ లేదా కార్పొరేషను లేదా అట్టి కంపెనీ లేక కార్పొరేషనుచే లేదా కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వము మధ్య సందర్భాన్నిబట్టి ఏర్పాటు చేయబడిన ఒక జాయింటు వెంచరు కంపెనీ లేదా భారతదేశములో నిగమిత మొనర్చబడిన ఏదేని ఇతర కంపెనీ; లేదా

(బి) ఒక కంపెనీ లేదా ఒక జాయింట్ వెంచర్ కంపెనీ రెండు లేక అంతకంటే ఎక్కువ కంపెనీలచే ఏర్పాటు చేయబడిన [1][కేంద్ర ప్రభుత్వము మరియు రాజ్య ప్రభుత్వము నిర్ధారించు విధముగా సొంత వినియోగము, విక్రయం లేదా ఏదేని ఇతర అవసరం నిమిత్తం బొగ్గు భూ పరిశీలన లేదా అన్వేషణ లేదా గనుల త్రవ్వకం కార్యకలాపాలను కొనసాగించడానికి అనుసూచి-I బొగ్గు గని విషయంలో, ఈ పరిచ్ఛేదం క్రింద పోటీపడగల వేలంపాట ద్వారా వేలంపాటలో ఎంపిక చేసిన విధంగా అట్టి కంపెనీకి భూ పరిశీలన అనుమతి, భవిష్యత్తులో లైసెన్స్, గనుల త్రవ్వకం కౌలు లేదా భవిష్యత్తులో లైసెన్స్ సహిత గనుల త్రవ్వకాన్ని మంజూరు చేయును.]

[2][ × × × × × ]

(4) విహితపరచబడునట్టి కాలావధిలోగా అదనపు సుంకము చెల్లింపుకు లోబడి వేలం ప్రక్రియలో పాల్గొనడానికి లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి అర్హత కలిగి ఉండవలెను మరియు లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి అట్టి సుంకమును చెల్లించనట్లయితే, అప్పుడు, లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి దాని ప్రమోటరు లేదా అట్టి లోగడ కేటాయింపు పొందిన వ్యక్తికి చెందిన ఏదేని దాని కంపెనీ స్వయంగా గానీ లేదా ఒక జాయింట్ వెంచర్ కంపెనీ ద్వారా గానీ వేలం పాడడానికి అర్హత కలిగివుండరు.

(5) బొగ్గు బ్లాకు కేటాయింపుకు సంబంధించిన అపరాధమునకు గాను దోషస్థాపన చేయబడి, మూడు సంవత్సరములకు మించిన కారావాస శిక్ష విధించబడిన ఎవరేని లోగడ కేటాయింపు పొందిన వ్యక్తికి వేలంలో పాల్గొనడానికి అర్హత ఉండదు.

ప్రభుత్వ కంపెనీలు లేదా కార్పొరేషన్లకు గనుల కేటాయింపు.

5. (1) 4వ పరిచ్ఛేదపు [3][ ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2)లలో నిబంధనలు ఏమి ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వము, ఒక ప్రభుత్వ కంపెనీ లేదా కార్పొరేషనుకు లేదా రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రభుత్వ కంపెనీలు లేదా కార్పొరేషన్ల మధ్య ఒక జాయింట్ వెంచర్ కంపెనీకి లేదా విహితపరచబడునట్టి నియమముల ననుసరించి కేటాయింపు చేయడం ద్వారా నిర్దిష్టపరచబడిన అనుసూచి-I నుండి టారిఫ్ కొరకు (అల్ట్రా మెగా విద్యుత్ ప్రాజెక్టులతో సహా) పోటీ వేలంపాటల ఆధారంగా ఒక విద్యుత్ ప్రాజెక్టును ఇవ్వబడిన ఒక కంపెనీకి అనుసూచి-I బొగ్గు గనిని కేటాయించవచ్చును మరియు రాజ్య ప్రభుత్వము అట్టి కంపెనీ లేదా కార్పొరేషనుకు

---

1. అదే చట్టపు 10వ పరిచ్ఛేదము ద్వారా పొడవు వాక్యమునకు బదులుగా ఉంచబడినది (10-1-2020 నుండి అమలులోనికి వచ్చును).
2. అదే చట్టపు 10వ పరిచ్ఛేదము ద్వారా ఉప-పరిచ్ఛేదము (3) తొలగించబడినది (10-1-2020 నుండి అమలులోనికి వచ్చును).
3. 2020లోని 2వ చట్టపు 11వ పరిచ్ఛేదము ద్వారా "ఉప-పరిచ్ఛేదము (1) మరియు (3)"కు బదులుగా ఉంచబడినది. (10-1-2020 నుండి అమలులోనికి వచ్చును).

[1][సదరు అనుసూచి-I బొగ్గుగనికి సంబంధించి గని కౌలు లేదా కనుగొనడానికి లైసెన్సు సహిత గని కౌలు] ముందుగా వెళ్ళి నేల స్వభావమును తెలుసుకొనుటకు అనుమతిని, బొగ్గును కనుగొనడానికి లైసెన్సును మంజూరు చేయవలెను:

అయితే, ప్రభుత్వ కంపెనీ లేదా కార్పొరేషను, [2][కేంద్ర ప్రభుత్వముచే నిర్ధారించబడినట్లు] తన సొంత వినియోగము, అమ్మకమునకు గానీ లేదా ఏదేని ఇతర ప్రయోజనమునకు గానీ ఏదేని రూపంలో బొగ్గు గని త్రవ్వకమును నిర్వహించవచ్చును:

అంతేకాకుండా, ప్రభుత్వ కంపెనీ లేదా కార్పొరేషను కాకుండా ఏ ఇతర కంపెనీ ప్రత్యక్షంగా గానీ లేదా ఏదేని దాని అనుబంధ కంపెనీ లేక అసోసియేటు కంపెనీ ద్వారా గానీ ప్రభుత్వ కంపెనీ లేదా కార్పొరేషనులోనూ లేదా ఒక ప్రభుత్వ కంపెనీ లేక కార్పొరేషను మధ్య జాయింటు వెంచరులోనూ ఇరవై ఆరు శాతమునకు మించి చెల్లించిన వాటా మూల ధనమును కలిగి ఉండరాదు:

అంతేకాకుండా ఇంకనూ, ఏవేని రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రభుత్వ కంపెనీలు లేదా కార్పొరేషన్లకు చెందిన ఒక జాయింటు వెంచరు, ఒక మూడవ పార్టీకి అనుకూలంగా యాజమాన్యంతో సహా, అది ఏ స్వభావం కలిగినదైనను, అట్టి జాయింటు వెంచరులోని ఏదేని ప్రయోజనాన్ని ఒక బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ నుండి ఋణములను లేదా అడ్వాన్సులను తీసుకొనుట మినహా అన్యాక్రాంతము చేయుట లేదా బదిలీ చేయుట నుండి నిషేధించబడవలెను.

(2) నిర్దిష్ట కాలావధిలోగా లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి అదనపు సుంకమును చెల్లించనట్లైతే, అట్టి కేటాయింపుదారుకు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఎట్టి కేటాయింపును చేయరాదు.

నామనిర్దేశం చేయబడిన ప్రాధికారి ద్వారా కేంద్ర ప్రభుత్వము వ్యవహరించుట.

6. (1) భారత ప్రభుత్వమునకు సంయుక్త కార్యదర్శి హోదాకు తక్కువకాని ఒక అధికారిని నామనిర్దేశము చేయబడిన ప్రాధికారిగా కేంద్ర ప్రభుత్వము నియమించవలెను. ఈ చట్టము ప్రయోజనముల నిమిత్తము ఆయన కేంద్ర ప్రభుత్వము కొరకు మరియు దాని తరఫున వ్యవహరించి, విహితపరచబడునట్టి అధికారములను వినియోగించవలెను.

(2) నామనిర్దేశము చేయబడిన ప్రాధికారి, అనుసూచి-I బొగ్గు గనులకు సంబంధించి వేలంపాటను నిర్వహించుటకునూ మరియు నిహితంచేసి ఉత్తరువు లేదా కేటాయింపు ఉత్తరువును తయారు చేయుటలోనూ ప్రాధికారికి సిఫారసులను చేయడానికై అట్టి అర్హతలు మరియు అనుభవమును కలిగివుండిన మరియు విహితపరచబడునట్టి షరతులు నిబంధనలపై ఎవరేని నిపుణుని కుదుర్చుకొనవచ్చును.

(3) క్రింది ప్రయోజనముల నిమిత్తము, నామనిర్దేశము చేయబడిన ప్రాధికారి ద్వారా కేంద్ర ప్రభుత్వము వ్యవహరించవలెను, అవేవనగా:-

---

1. అదే చట్టపు 11వ పరిచ్ఛేదము ద్వారా "లేదా బొగ్గును కలిగివున్న ఏదేని ప్రాంతమునకు సంబంధించి గని కౌలు"కు బదులుగా ఉంచబడినది (10-1-2020 నుండి అమలులోనికి వచ్చును).
2. అదే చట్టపు 11వ పరిచ్ఛేదము ద్వారా "ఆ సందర్భంగా అనుమతి, కనుగొనడానికి లైసెన్సు లేదా గని కౌలు ప్రకారంగా"కు బదులుగా ఉంచబడినది (10-1-2020 నుండి అమలులోనికి వచ్చును).

(ఎ) నిపుణుల సహాయముతో వేలం ప్రక్రియను నిర్వహించుట మరియు కేటాయించుట;

(బి) వేలంపాటను పురస్కరించుకొని అనుసూచి-I బొగ్గు గనుల బదిలీ మరియు నిహితము కొరకు నిహితముచేసే ఉత్తరువును అమలుచేయుట;

(సి) 5వ పరిచ్ఛేదమును పురస్కరించుకొని ఏదేని ప్రభుత్వ కంపెనీ లేదా కార్పొరేషను కొరకు కేటాయింపు ఉత్తరువును అమలుచేయుట;

(డి) సమ్మతులు, అనుమతులు, పర్మిట్లు, ఆమోదములు, గ్రాంట్లు, రిజిస్ట్రేషనులతో సహా అది ఎట్టి స్వభావమును కలిగి ఉన్నదైనా దాని అమూర్తమైన హక్కులను రికార్డు చేయుట మరియు మార్పుచేయుట;

(ఇ) వేలంపాట రాబడులను సేకరించుట, ప్రాధాన్యతా చెల్లింపులను సర్దుబాటు చేయుట మరియు ఈ చట్టపు నిబంధనల ననుసరించి అనుసూచి-I బొగ్గు గనులు ఉన్నట్టి సంబంధిత రాజ్య ప్రభుత్వములకు మొత్తాన్ని బదిలీచేయుట.

(4) నామనిర్దేశము చేయబడిన ప్రాధికారి వేలంపాటను పూర్తిచేయవలెను లేదా విహితపరచబడునట్టి సమయములోగా మరియు అట్టి నియమములననుసరించి అనుసూచి-I బొగ్గు గనుల కేటాయింపు ఉత్తరువులను అమలు చేయవలెను.

(5) నామనిర్దేశము చేయబడిన ప్రాధికారికి సహాయపడడానికై కేంద్ర ప్రభుత్వము తనకు ఉచితమని భావించునట్టి ఇతర అధికారులను మరియు సిబ్బందిని నియమించుకొనవచ్చును.

(6) ఈ పరిచ్ఛేదము క్రింద నియమించబడిన నామనిర్దేశము చేయబడిన ప్రాధికారి మరియు అట్టి ఇతర అధికారులు మరియు సిబ్బంది వేతనములు, భత్యములు మరియు ఇతర నిబంధనలు మరియు షరతులు విహితపరచబడునట్లుగా ఉండవలెను.

(7) నామనిర్దేశము చేయబడిన ప్రాధికారి, విధానపరమైన సమస్యపై కేంద్ర ప్రభుత్వము ఇచ్చిన వ్రాతపూర్వక ఆదేశమునకు బద్ధమై ఉండవలెను.

కేంద్ర ప్రభుత్వముచే కొన్ని అనుసూచి-I బొగ్గు గనులను వర్గీకరించుటకు అధికారము.

7. (1) కేంద్ర ప్రభుత్వము, వేలంపాట వివరములను అధిసూచించుటకు ముందుగా, నిర్దిష్టపరచబడిన అంతిమ ఉపయోగముల యొక్క అదే తరగతి కొరకు కేటాయించబడినట్లుగా అనుసూచి-I బొగ్గు గనుల నుండి గుర్తించబడిన గనులను వర్గీకరించవచ్చును.

(2) కేంద్ర ప్రభుత్వము, ప్రజాహితము దృష్ట్యా అధిసూచన ద్వారా, నిర్దిష్టపరచబడిన అంతిమ ఉపయోగం నిమిత్తం ఏదేని ఇతర అనుసూచి-I బొగ్గు గనిని చేర్చుట ద్వారా అనుసూచి-III బొగ్గు గనులను మార్పు చేయవచ్చును.

నిహితంచేసే ఉత్తరువు లేదా కేటాయింపు ఉత్తరువును జారీ చేయుటకు నామనిర్దేశము చేయబడిన ప్రాధికారి.

8. (1) నామనిర్దేశము చేయబడిన ప్రాధికారి, విహితపరచబడునట్టి నియమముల ననుసరించి వేలం వేయవలసి ఉన్నట్టి అనుసూచి-I బొగ్గు గనుల వివరములను అధిసూచించుట కొరకు అవసరమయిన సమాచారమును అందించడానికై అనుసూచి-I బొగ్గు గనులకు చెందిన లోగడ కేటాయింపు పొందిన వ్యక్తులకు వీలు కల్పించుటకుగానూ వారిని అధిసూచించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఈయవలసి ఉన్నట్టి అవసరమయిన సమాచారమును అట్టి నోటీసు తేదీ నుండి పదిహేను దినముల కాలావధిలోగా ఈయవలెను.

(3) విహితపరచబడునట్టి నియమముల ననుసరించి పోటీ ప్రాతిపదికపై నిర్వహించబడిన ఒక వేలంలో విజయవంతమయిన ఒక వేలంపాటదారు, అట్టి నియమముల ననుసరించి తయారు చేయబడిన నిహితంచేసే ఉత్తరువును పురస్కరించుకొని వేలం వేయబడినట్టి అనుసూచి-I బొగ్గు గనిని నిహితము చేయుటకు హక్కును కలిగి ఉండవలెను.

(4) నిహితంచేసే ఉత్తరువు, విజేత అయిన వేలంపాటదారుకు ఈ క్రింది వాటిని బదిలీచేసి నిహితం చేయవలెను, అవేవనగా:-

(ఎ) సంబంధిత వేలంతో సంబంధమున్నట్టి అనుసూచి-I బొగ్గు గనిలోని లోగడ కేటాయింపు పొందిన వ్యక్తికి చెందిన అన్ని హక్కులు, అధికారము మరియు హితము;

(బి) రాజ్య ప్రభుత్వముచే మంజూరు చేయబడునట్టి [1][ఆ సందర్భంగా కనుగొనడానికి లైసెన్సు, గని కౌలు లేదా కనుగొనడానికి లైసెన్సు సహిత గని కౌలు] హక్కు కలిగివుండుట;

(సి) లోగడ కేటాయింపు పొందిన వ్యక్తికి ఇప్పటికే జారీ చేసినట్లైతే, అనుసూచి-I బొగ్గు గనులలో బొగ్గుగని త్రవ్వక కార్యకలాపములను చేపట్టడానికి అవసరమైనట్టి ఏదేని చట్టబద్ధమైన లైసెన్సు, పర్మిట్, అనుమతి, ఆమోదము లేదా సమ్మతి;

(డి) లోగడ కేటాయింపు పొందిన వ్యక్తికి చెందిన ఆమోదించబడిన గని త్రవ్వక ప్లానుకు అనుబంధంగా ఉండే హక్కులు;

(ఇ) ఖండములు (ఎ) నుండి (డి) వరకు, వాటి క్రింద నిర్దిష్టంగా వర్తింప చేయబడని ఏదేని హక్కు, అర్హత లేదా హితము.

(5) నామనిర్దేశము చేయబడిన ప్రాధికారి కేంద్ర ప్రభుత్వమును సంప్రదించి, విహితపరచబడునట్టి నియమముల ననుసరించి కనీసపు ధరను లేదా రిజర్వు ధరను నిర్ధారించవలెను.

(6) విజేత అయిన వేలంపాటదారు నిహితంచేసే ఉత్తరువు జారీ చేయడానికి మరియు అమలు చేయడానికి ముందుగా, విహితపరచబడునట్టి సమయంలోగా అట్టి నమూనా మరియు రీతిలో వేలం వేయబడిన అనుసూచి-I బొగ్గు గనికి సంబంధించి అధిసూచించబడిన మొత్తమునకు ఒక కార్యనిర్వర్తన బ్యాంక్ గ్యారెంటీని సమకూర్చవలెను.

(7) ఈ పరిచ్ఛేదం క్రింద నిహితంచేసే ఉత్తరువు జారీ అయిన తరువాత మరియు దానిని కేంద్ర ప్రభుత్వం మరియు సంబంధిత రాజ్య ప్రభుత్వములచే నియుక్తులైన సముచిత ప్రాధికారి వద్ద దాఖలు చేసిన తరువాత అడ్డంకి, ఆటంకము లేకుండా అనుసూచి-I బొగ్గు గనిని స్వాధీనం చేసుకొనుటకు విజేత అయిన వేలంపాటదారు హక్కు కలిగి ఉండవలెను.

---

1. 2020లోని 2వ చట్టపు 12వ పరిచ్ఛేదము ద్వారా "గని కౌలు"కు బదులుగా ఉంచబడినది (10-1-2020 నుండి అమలులోనికి వచ్చును).

(8) నిహితంచేసే ఉత్తరువును అమలుచేసిన మీదట అనుసూచి–I బొగ్గుగని యొక్క విజేత అయిన వేలంపాటదారు, గనులు మరియు ఖనిజములు (అభివృద్ధి మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 1957 (1957లోని 67వది) ననుసరించి సంబంధిత రాజ్య ప్రభుత్వముచే వర్తింపచేయు విధముగా [1][కనుగొనడానికి లైసెన్సు, గని కౌలు లేదా కనుగొనడానికి లైసెన్సు సహిత గని కౌలు] కౌలును మంజూరు చేయబడవలెను.

(9) అనుసూచి–I బొగ్గు గని కేటాయించబడినట్టి ఒక ప్రభుత్వ కంపెనీ లేదా కార్పొరేషన్ లేదా అట్టి కంపెనీ లేక కార్పొరేషనుచే లేదా కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వము మధ్య ఏర్పాటు చేయబడిన ఒక జాయింట్ వెంచర్ సందర్భాన్నిబట్టి లేదా భారతదేశములో నిగమితమైన ఏదేని ఇతర కంపెనీ, గనులు మరియు ఖనిజములు (అభివృద్ధి మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 1957 (1957లోని 67వది) ననుసరించి సంబంధిత రాజ్య ప్రభుత్వముచే వర్తింపచేయు విధముగా కనుగొనడానికి లైసెన్సును లేదా ఒక గని కౌలును మంజూరు చేయబడవలెను.

(10) అనుసూచి–II బొగ్గు గనులకు సంబంధించి లోగడ కేటాయింపు పొందిన వ్యక్తిగా ఉండి విజేత అయిన వేలంపాటదారు, ఉప–పరిచ్ఛేదము (8) ననుసరించి గని కౌలు మంజూరు చేయబడువరకు ఆమోదించబడిన గని ప్లాను ననుసరించి నిర్ణీత తేదీ తరువాత బొగ్గు గని త్రవ్వక కార్యకలాపములను కొనసాగించవలెను. నిహితంచేసే ఉత్తరువును మంజూరుచేసిన మీదట మరియు ఆమేరకు విజేత అయిన వేలంపాటదారు, సదరు ఉప–పరిచ్ఛేదము ననుసరించి గని కౌలు అమలువరకు గని కౌలు మంజూరైనట్లుగా భావించబడవలెను.

(11) అనుసూచి–II బొగ్గు గనులకు సంబంధించి లోగడ కేటాయింపు పొందినదిగా ఉన్నట్టి ప్రభుత్వ కంపెనీ లేదా కార్పొరేషను, ఉప–పరిచ్ఛేదము (9) ననుసరించి గని కౌలు మంజూరు చేయబడువరకు ఆమోదించబడిన గని ప్లాను ననుసరించి నిర్ణీత తేదీ తరువాత బొగ్గు గని త్రవ్వక కార్యకలాపములను కొనసాగించవచ్చును. కేటాయింపు ఉత్తరువును అమలు చేసిన మీదట మరియు ఆ మేరకు కేటాయింపుదారు సదరు ఉప–పరిచ్ఛేదము ననుసరించి గని కౌలు అమలువరకు గని కౌలు మంజూరైనట్లుగా భావించబడవలెను.

(12) ఈ పరిచ్ఛేదపు ఉప–పరిచ్ఛేదములు (1) మరియు (2) మరియు ఉప–పరిచ్ఛేదములు (4) నుండి (7)ల (రెండింటినీ కలుపుకొని)లోని నిబంధనలను నిహితంచేసే ఉత్తరువుకు వర్తింపచేయు విధముగా కావలసిన మార్పులతో కేటాయింపు ఉత్తరువుకు కూడా వర్తింపచేయవలెను.

[2][(13)నిహితం చేసే ఉత్తరువు లేదా కేటాయింపు ఉత్తరువును విహితపరచబడునట్టి రీతిలో నామనిర్దేశము చేయబడిన ప్రాధికారి పరిసమాప్తి చేయవచ్చును.

---

1. అదే చట్టపు 12వ పరిచ్ఛేదము ద్వారా "కనుగొనడానికి లైసెన్సు లేదా గని కౌలు"కు బదులుగా ఉంచబడినది. (10-1-2020 నుండి అమలులోనికి వచ్చును).
2. 2020లోని 2వ చట్టపు 12వ పరిచ్ఛేదము ద్వారా చొప్పించబడినది (10-1-2020 నుండి అమలులోనికి వచ్చును).

(14) నిహితంచేసే ఉత్తరువు లేదా కేటాయింపు ఉత్తరువు పరిసమాప్తి తరువాత కేంద్ర ప్రభుత్వముచే నిర్ధారించబడినట్లు నామనిర్దేశము చేయబడిన ప్రాధికారి 4వ పరిచ్ఛేదము క్రింద బొగ్గు గనిని వేలం వేయవచ్చును లేదా 5వ పరిచ్ఛేదము క్రింద బొగ్గు గనిని కేటాయించవచ్చును.

(15) నిహితంచేసే ఉత్తరువు లేదా కేటాయింపు ఉత్తరువు పరిసమాప్తి అయిన బొగ్గు గని యొక్క విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపుదారు సదరు బొగ్గు గని యొక్క వెంటనే తదుపరి వేలం లేదా కేటాయింపు నిమిత్తం ముందస్తు కేటాయింపుదారుగా భావించబడవలెను.]

రాబడుల బట్వాడా ప్రాధాన్యత.

9. [1][అనుసూచి-I బొగ్గు గనికి సంబంధించి, 16వ పరిచ్ఛేదమును పురస్కరించుకొని భూమి మరియు గనుల మౌలిక సదుపాయాల కల్పనకు నష్టపరిహారాన్ని వెలకట్టబడిన విధంగా విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందినవారు, నామనిర్దేశం చేయబడిన ప్రాధికారి వద్ద డిపాజిట్ చేయును, ఇతర విషయాల నిర్వహణతో పాటు సంబంధిత శాసనములు మరియు విహితపరచబడిన అట్టి నియమములను అనుసరించి ఈ క్రింది ప్రాధాన్యతా క్రమంలో చెల్లింపులు పంపిణీ చేయబడవలెను.]-

(ఎ) నిహితంచేసే ఉత్తరువు తేదీ నాటికి చెల్లించబడకుండా ఉండిన అనుసూచి-I బొగ్గు గనికి సంబంధించిన హామీ పొందిన ఋణములో ఏదేని కొంత భాగము కొరకు హామీ ఇవ్వబడిన ఋణదాతలకు చెల్లింపు;

(బి) అనుసూచి-I బొగ్గు గనికి సంబంధించి లోగడ కేటాయింపు పొందిన వారికి [2][మొత్తము చెల్లింపు].

## అధ్యాయము - III

## లోగడ కేటాయింపు పొందిన వ్యక్తుల హక్కులు, బాధ్యతల వ్యవహరణ

బొగ్గు గనుల త్రవ్వక కార్యకలాపములలో ఉపయోగించబడిన చరాస్తిని వినియోగించుట.

10. (1) అనుసూచి-I బొగ్గు గనులకు సంబంధించి విజేత అయిన వేలంపాటదారు లేక కేటాయింపు పొందిన వ్యక్తి పరస్పరం అంగీకరించబడునట్టి నిబంధనలు మరియు షరతులపై బొగ్గు గని త్రవ్వక కార్యకలాపములలో ఉపయోగించబడినట్టి చరాస్తిని కలిగివుండుటకు లేదా వినియోగించుకొనుటకై లోగడ కేటాయింపు పొందిన వ్యక్తిని సంప్రదించవచ్చును.

(2) విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తికి అనుసూచి-I బొగ్గు గనికి చెందిన ఏదేని చరాస్తిని సంక్రమింప చేయనపుడు, అట్టి యాజమాన్యం లేదా ఒప్పందపు హక్కులు, బాధ్యతలు లేదా దాయిత్వముల నుండి ఉత్పన్నమయ్యే ఏవేని దాయిత్వములు లేదా బాధ్యతలకు అతను బద్ధమై ఉండరు. అవి లోగడ కేటాయింపు పొందిన వ్యక్తితోనే కొనసాగుతాయి.

---

1. అదే చట్టపు 13వ పరిచ్ఛేదము ద్వారా "భూమి నుండి ప్రాప్తించే రాబడులు" అను పదాలతో ప్రారంభమయ్యే భాగానికి మరియు "విహితపరచబడునట్టి" అను పదాలతో ముగియడానికి బదులుగా ఉంచబడినది (10-1-2020 నుండి అమలులోనికి వచ్చును).
2. అదే చట్టపు 13వ పరిచ్ఛేదము ద్వారా "నష్టపరిహారము చెల్లింపు"కు బదులుగా ఉంచబడినది (10-1-2020 నుండి అమలులోనికి వచ్చును).

(3) విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి లేదా చరాస్తి కొరకు లోగడ కేటాయింపు పొందిన వ్యక్తితో ఒప్పందము కలిగి ఉన్నట్టి ఎవరేని మూడవ పార్టీతో సంతృప్తికరముగా సంప్రదింపు జరపలేని సందర్భంలో, నిహితంచేసే ఉత్తరువు లేదా కేటాయింపు ఉత్తరువు తేదీ నుండి ముప్పై దినములకు మించని కాలావధిలోగా అట్టి చరాస్తిని తొలగించుటకు లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి లేదా మూడవ పార్టీ బాధ్యత వహించవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన చరాస్తిని ఉపయోగించుకొనడానికై దానిని కొనుగోలు చేయుట లేదా బదిలీ చేయుట లేదా కొనసాగించుట చేయకూడదని నిర్ణయించబడినట్టి ఒక విజేత అయిన వేలంపాటదారు లేక కేటాయింపు పొందిన వ్యక్తి నిమిత్తంచేసే ఉత్తరువు లేదా కేటాయింపు ఉత్తరువు అమలుకు ముందుగా సందర్భాన్నిబట్టి, లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి లేదా అట్టి మూడవ పార్టీకి చెందిన అట్టి చరాస్తిని తరలించి మరియు నిల్వచేసే ఉద్దేశ్యముతో తాను ఉన్నానని నామనిర్దేశం చేయబడిన అధికారికి ప్రఖ్యాపన చేయవలెను మరియు నిహితంచేసే ఉత్తరువు లేదా కేటాయింపు ఉత్తరువు తేదీ తరువాత సందర్భాన్నిబట్టి విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి బొగ్గు గని త్రవ్వక కార్యకలాపములకు ఏ విధమైన అవరోధము లేకుండా చేయడానికై అట్టి చరాస్తిని తరలించి నిల్వ చేయడానికి హక్కును కలిగి ఉండవలెను.

(5) లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి లేదా చరాస్తి కొరకు లోగడ కేటాయింపు పొందిన వ్యక్తితో ఒప్పందము కుదుర్చుకొనిన మూడవ పార్టీ, ఉప-పరిచ్ఛేదము (4) ననుసరించి కొనుగోలు చేయుట లేదా ఉపయోగించుట చేయకూడదని విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి నిర్ణయించినట్టి చరాస్తిని తొలగించుటకు విఫలమైనట్లైతే, నిహితంచేసే ఉత్తరువు లేదా కేటాయింపు ఉత్తరువు తేదీ నుండి డెబ్బై ఐదు దినముల కాలావధి తరువాత సందర్భాన్నిబట్టి, విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి అనుసూచి-I బొగ్గు గనిలో వాస్తవంగా ఉండునట్టి చరాస్తిని అమ్మివేయడానికి హక్కు కలిగి ఉండవలెను. అట్టి సందర్భంలో విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి, అట్టి చరాస్తి తొలగింపు, నిల్వ, అమ్మకము, మరియు పరిష్కారము చేయుట కొరకు అట్టి చరాస్తి అమ్మకపు రాబడులపై మొదటి ఛార్జ్‌గా, విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి చేసిన ఏదేని ఖర్చు నిమిత్తం చెల్లించడానికై అట్టి చరాస్తిని అమ్మివేయగా వచ్చిన అమ్మకపు రాబడులను వినియోగించుటకు హక్కు కలిగి ఉండవలెను:

అయితే, ఖర్చుల వినియోగం తరువాత మిగిలిన అమ్మకపు రాబడులను, విహిత పరచబడునట్టి నియమములను అనుసరించి అట్టి చరాస్తిపై హక్కు నిరూపణ జరిగిన తరువాత, అమ్మివేయబడిన అట్టి చరాస్తికి చెందిన యజమానికి చెల్లించదగు ఏదేని నష్టపరిహారం నిమిత్తం కేంద్ర ప్రభుత్వమునకు విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి చెల్లించవలెను:

అంతేగాక, లోగడ కేటాయింపు పొందిన వ్యక్తికి మూడవ పార్టీ కాంట్రాక్టరు అట్టి చరాస్తిని కలిగి ఉన్నట్లయితే, అప్పుడు అట్టి మూడవ పార్టీ, విహితపరచబడునట్టి నియమముల ననుసరించి ఈ ఉప-పరిచ్ఛేదము ప్రకారం అమ్మివేయబడిన చరాస్తికి చెందిన అమ్మకపు రాబడుల నుండి నష్టపరిహారమును స్వీకరించుటకై తన హక్కును నిరూపించుకొనుటకు హక్కును కలిగి ఉండవలెను.

లోగడ కేటాయింపు పొందిన వ్యక్తులతో మూడవ పార్టీ కాంట్రాక్టుల విడుదల లేదా స్వీకరణ.

11. (1) ప్రస్తుతం అమలులో ఉన్నట్టి ఏ ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికీ, విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి సందర్భాన్నిబట్టి, అనుసూచి-I బొగ్గు గనుల విషయంలో బొగ్గు గనుల త్రవ్వక కార్యకలాపములకు సంబంధించి ఎవరేని లోగడ కేటాయింపు పొందిన వ్యక్తులతో ఉండునట్టి కాంట్రాక్టులను స్వీకరించి, కొనసాగించడానికి ఎంచుకొనవచ్చును మరియు అట్టి కాంట్రాక్టు మిగిలిన కాలపరిమితి లేదా మిగిలిన నిర్వర్తన కొరకు అది ఒక కొత్త ఒప్పందమును ఏర్పాటు చేయవలెను:

అయితే అట్టి సందర్భములో, విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి లేదా లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి, విజేత అయిన వేలంపాటదారుచే స్వీకరించబడిన ఏవేని కాంట్రాక్టుల నిహితంను చేర్చడానికై నామనిర్దేశం చేయబడిన ప్రాధికారిని అధిసూచించవలెను.

(2) విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి, మూడవ పార్టీలతో లోగడ కేటాయింపు పొందిన వ్యక్తులు చేసుకొన్నట్టి ప్రస్తుతమున్నట్టి కాంట్రాక్టులను స్వీకరించకూడదని లేదా కొనసాగించకూడదని నిర్ణయించుకున్న సందర్భంలో, అట్లు స్వీకరించబడని లేదా కొనసాగించబడని అట్టి కాంట్రాక్టులు అన్నీ, అనుసూచి-I బొగ్గు గనికి సంబంధించి విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తిపై అమలు చేయడానికి వీలు కాకుండా ఉండవలెను మరియు అట్టి ఒప్పందం చేసుకుంటున్నట్టి పార్టీల పరిష్కారము లోగడ కేటాయింపు పొందిన వ్యక్తులపై ఉంటుంది.

హామీనివ్వబడిన ఋణదాతలకు సంబంధించి నిబంధనలు.

12. (1) అనుసూచి-I బొగ్గు గనికి చెందిన భూమి లేదా గని మౌలిక సదుపాయములలోని ఏదేని భాగములో ఏదేని పూచీ వడ్డీని కలిగివుండిన లోగడ కేటాయింపు పొందిన వ్యక్తులకు చెందిన హామీ ఇవ్వబడిన ఋణదాతలు-

(ఎ) అట్టి లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి అయినట్లైతే లోగడ కేటాయింపుదారుతో అట్టి సదుపాయ ఒప్పందములను మరియు పూచీ వడ్డీని కొనసాగించుటకు హక్కు కలిగి ఉండవలెను; మరియు

(బి) లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి, విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి కాని - సందర్భంలో, అప్పుడు అట్టి హామీ ఇవ్వబడిన ఋణదాతకు చెందిన పూచీ వడ్డీని విహితపరచబడునట్టి నియమముల ననుసరించి నిర్ధారించబడిన మేరకు అట్టి కేటాయింపు పొందిన వ్యక్తికి చెల్లించదగు నష్ట పరిహారం నుండి మాత్రమే భరించవలెను మరియు మిగిలి ఉన్న ఋణమును లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి నుండి తిరిగి రాబట్టడమవుతుంది.

(2) కేంద్ర ప్రభుత్వము, 9వ పరిచ్ఛేదములోని నిబంధనలను పరిగణనలోకి తీసుకొంటూ ఎవరేని లోగడ కేటాయింపు పొందిన వ్యక్తికి సంబంధించి హామీ పొందిన ఋణదాతకు నష్ట పరిహారము నుండి చెల్లించవలసిన రీతిని విహితపరచవలెను.

చెల్లని అన్యాక్రాంతములు మరియు అనుమతించబడిన పూచీ వడ్డీలు.

13. 2014, ఆగష్టు 25వ తేదీ తరువాత ఎవరేని లోగడ కేటాయింపు పొందిన వ్యక్తిచే చేయబడిన అనుసూచి-I బొగ్గు గనులకు సంబంధించిన భూమి మరియు గని మౌలిక సదుపాయములకు చెందిన ఏవేని లేదా అన్ని అన్యాక్రాంతములు మరియు వాటిపై ఏవేని తాకట్టు ఋణ భారముల ఏర్పాటు అవి ఏ స్వభావమును కలిగి ఉన్నప్పటికీ రద్దు కావలెను. అయితే, ఒక బ్యాంకు లేదా ఒక ఆర్థిక సంస్థ లేదా ఎవరేని ఇతర హామీ పొందినట్టి ఋణదాతచే రిజిస్టరు చేయబడినట్లు భూమి మరియు గని మౌలిక సదుపాయములపై ఏదేని రిజిష్టరు చేయబడిన పూచీ వడ్డీ మరియు తనఖాలను మినహాయించవలెను.

లోగడ కేటాయింపు పొందిన వ్యక్తుల దాయిత్వములు.

14. (1) ప్రస్తుతం అమలులో ఉన్నట్టి ఏ ఇతర శాసనంలో ఏమి ఉన్నప్పటికీ, ఈ చట్టము ప్రారంభం తేదీకి ముందుగా ఎట్టి శాసనిక చర్యలు, జప్తు, బాకీ క్రింద పట్టుకోవడం, రిసీవరు షిప్పు, అమలు లేదా అటువంటి వాటికి చెందిన ఉత్తరువులు, డబ్బు రాబట్టుట, పూచీ లేదా హామీ అమలు కొరకు దావాలు (ఈ చట్టము క్రింద ఇతర విధంగా నిబంధించిననే తప్ప) దాఖలు చేయబడరాదు లేదా తదుపరి ఉపక్రమించరాదు మరియు అనుసూచి-I బొగ్గు గనుల విషయంలో విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి పై సందర్భాన్నిబట్టి లేదా భూమి మరియు గని మౌలిక సదుపాయములపై ఎట్టి పరిష్కారములు లభ్యంకాకూడదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన శాసనిక చర్యలు లోగడ కేటాయింపు పొందిన వ్యక్తిపై వ్యక్తిగత పరిష్కారముగా కొనసాగవలెను. కానీ, ఈ చట్టము పర్యవసానంగా అనుసూచి-I బొగ్గుగనికి చెందిన భూమి లేదా గని మౌలిక సదుపాయములు లేదా విజేత అయిన వేలంపాటదారుపై నిర్వహణ యోగ్యతను కలిగివుండవు లేదా కొనసాగింపబడవు.

(3) నిహితంచేసే ఉత్తరువు లేదా కేటాయింపు ఉత్తరువుకు ముందు ఏదేని కాలావధి విషయంలో అనుసూచి-I బొగ్గు గనికి సంబంధించిన ఎవరేని లోగడ కేటాయింపు పొందిన వ్యక్తికి చెందిన ప్రతి దాయిత్వము అట్టి లోగడ కేటాయింపు పొందిన వ్యక్తికి చెందిన దాయిత్వముగానే ఉండి దానిపై అమలుపరచదగినదిగా ఉండవలెను మరియు విజేత అయిన వేలం పాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి లేదా కేంద్ర ప్రభుత్వముపై అమలుపరచదగినదిగా ఉండకూడదు.

(4) హామీలేని ఋణములన్నీ లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి దాయిత్వముగా ఉండుట కొనసాగవలెను.

(5) అనుసూచి-II బొగ్గు గనులకు చెందిన లోగడ కేటాయింపు పొందిన వ్యక్తులపై విధించిన అదనపు సుంకము అట్టి లోగడ కేటాయింపు పొందిన వ్యక్తుల దాయిత్వముగా ఉండుట కొనసాగవలెను మరియు అట్టి అదనపు సుంకము, విహితపరచబడునట్టి రీతిలో కేంద్ర ప్రభుత్వముచే వసూలు చేయబడవలెను.

(6) సందేహాలను నివృత్తి చేయడానికై-

(ఎ) నిహితంచేసే ఉత్తరువు లేదా కేటాయింపు ఉత్తరువు తేదీకి ముందు సందర్భాన్నిబట్టి ఏదేని కాలావధి విషయంలో అనుసూచి-I బొగ్గు గనికి సంబంధించిన వేతనములు, బోనస్, రాయల్టీ, రేటు, అద్దె, పన్నులు, భవిష్య నిధి, పింఛను, అనుధానములవంటి లేదా ఏదేని ఇతర బాకీల కొరకు ఎట్టి క్లెయిములను కేంద్ర ప్రభుత్వము లేదా విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తిపై సందర్భాన్నిబట్టి అమలుపరచదగినవిగా ఉండకూడదనీ;

(బి) అనుసూచి-I బొగ్గు గనులకు చెందిన భూమి మరియు గని మౌలిక సదుపాయములకు సంబంధించి ఈ చట్టము ప్రారంభపు తేదీకి ముందు ఏదేని అనుసూచి-I బొగ్గు గనులకు సంబంధించి జారీ చేయబడిన ఎట్టి అవార్డు, డిక్రీ, జప్తు లేదా ఏదేని న్యాయస్థానము, ట్రిబ్యునలు లేదా ఇతర ప్రాధికార సంస్థ ఉత్తరువు కేంద్ర ప్రభుత్వము లేదా విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తిపై సందర్భాన్నిబట్టి అమలుపరచదగినవిగా ఉండకూడదనీ;

(సి) నిహితంచేసే ఉత్తరువు లేదా కేటాయింపు ఉత్తరువు తేదీకి ముందు సందర్భాన్నిబట్టి ఏదేని చేయు లేదా వదలి వేయుటకు సంబంధించి ప్రస్తుతానికి అమలులో ఉన్నట్టి ఏదేని శాసన నిబంధనల ఉల్లంఘనకై ఎట్టి దాయిత్వమును విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి లేదా కేంద్ర ప్రభుత్వముపై సందర్భాన్ని బట్టి అమలుపరచదగినదిగా ఉండకూడదనీ ఇందు మూలముగా ప్రఖ్యానించడమయినది.

నియమించబడవలసినట్టి చెల్లింపుల కమీషనరు మరియు అతని అధికారములు.

15. (1) అనుసూచి-I బొగ్గు గనులకు చెందిన లోగడ కేటాయింపు పొందిన వ్యక్తులకు చెల్లించదగు మొత్తములను బట్వాడా చేయు నిమిత్తం కేంద్ర ప్రభుత్వము, చెల్లింపుల కమీషనరుగా ఉండేటట్లు భారత ప్రభుత్వమునకు సంయుక్త కార్యదర్శి హోదాకు తక్కువకాని ఒక అధికారిని నియమించవలెను.

(2) కమీషనరుకు సహాయపడడానికై కేంద్ర ప్రభుత్వము ఉచితమని భావించునట్టి ఇతర అధికారులను మరియు సిబ్బందిని అది నియమించవచ్చును. అటు పిమ్మట కమీషనరు, ఈ చట్టము క్రింద అతనిచే నియోగించదగునట్టి అన్నీ లేదా ఏవేని అధికారములను నియోగించడానికై ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది అట్టి అధికారులకు కూడా అధికారమీయవచ్చును.

(3) ఏవేని అధికారములను నియోగించడానికై కమీషనరుచే అధికారమీయబడిన ఎవరేని అధికారి అట్టి అధికారములను, అధికారమీయబడుట ద్వారా కాకుండా ఈ చట్టము ద్వారా ప్రత్యక్షముగా అతనికి వాటిని ఒసగబడినట్లుగా భావించి అదే రీతిలో మరియు అదే ప్రభావంతో వినియోగించవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద నియమించబడిన కమీషనరు, ఇతర అధికారులు మరియు సిబ్బంది జీత భత్యములు మరియు ఇతర సర్వీసు నిబంధనలు షరతులు విహితపరచబడునట్లుగా ఉండవలెను.

(5) కేంద్ర ప్రభుత్వము, అధిసూచించబడునట్టి తేదీ నుండి ముప్పై దినముల కాలావధిలోగా లోగడ కేటాయింపు పొందిన వ్యక్తికి చెల్లించు నిమిత్తము నామనిర్దేశం చేయబడిన ప్రాధికారిచే నిర్ధారించబడిన నష్టపరిహారానికి సమానమైన మొత్తమును కమీషనరుకు చెల్లించవలెను.

(6) ఈ చట్టము క్రింద కమీషనరుకు చేసిన చెల్లింపులకు సంబంధించి ప్రతి ఒక అనుసూచి-I బొగ్గు గని విషయంలో ప్రత్యేక రికార్డులు అతనిచే నిర్వహించబడవలెను.

లోగడ కేటాయింపు పొందిన వ్యక్తికి చెల్లింపు కొరకు నష్టపరిహార మూల్యాంకనం.

16. (1) అనుసూచి-I బొగ్గు గనులకు సంబంధించి భూమి కొరకు నష్టపరిహార పరిమాణం, అట్టి కొనుగోలు లేదా ఆర్జన తేదీ నుండి నిహితంచేసే ఉత్తరువు లేదా కేటాయింపు ఉత్తరువు అమలు తేదీ వరకు సందర్భాన్నిబట్టి పన్నెండు శాతం సామాన్య వడ్డీతో కలుపుకొని విహితపరచబడునట్టి నియమముల ననుసరించి నామనిర్దేశం చేయబడిన ప్రాధికారి వద్ద ఉంచిన రిజిస్టరు చేయబడినవి క్రయ దస్తావేజుల ప్రకారం ఉండవలెను.

(2) అనుసూచి-I బొగ్గు గనులకు సంబంధించి గని మౌలిక సదుపాయముల కొరకు నష్టపరిహార పరిమాణాన్ని అట్టి నియమముల ననుసరించి మరియు విహితపరచబడునట్టి రీతిలో గత ఆర్థిక సంవత్సరంలో చట్టబద్ధముగా ఆడిటు చేయబడిన అప్పులు ఆస్తుల పట్టికలో చూపించినట్టి తగ్గించి వ్రాసిన విలువ ప్రకారం నిర్ధారించవలెను.

(3) విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి ఏదేని అనుసూచి-I బొగ్గు గనులకు చెందిన లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి అయి ఉన్నట్లయితే అప్పుడు అట్టి విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తికి చెల్లించదగు నష్టపరిహారమును అట్టి విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి సందర్భాన్నిబట్టి ఏవేని అనుసూచి-I బొగ్గు గనుల కొరకు చెల్లించదగు వేలం మొత్తము లేదా కేటాయింపు మొత్తమునకు ముదరా లెక్కకట్టవలెను లేదా సర్దుబాటు చేయవలెను.

(4) అదనపు సుంకమును చెల్లించు వరకు లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి నష్టపరిహారమునకు అర్హత కలిగి ఉండకూడదు.

## అధ్యాయము - IV

## నియతము చేయబడిన తేదీ తరువాత కేంద్ర ప్రభుత్వ అధికారములు

నియతము చేయబడిన తేదీ తరువాత కేంద్ర ప్రభుత్వము యొక్క బాధ్యత.

17. (1) కేంద్ర ప్రభుత్వము లేదా కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలో గల ఒక కంపెనీకి అట్టి బొగ్గు గనికి సంబంధించి గని కౌలు లేదా బొగ్గును కనుగొనడానికి లైసెన్సు మంజూరు చేయబడినట్లు, ఈ చట్టము ప్రారంభపు తేదీకి ముందుగా గని కౌలు లేదా బొగ్గును కనుగొనడానికి లైసెన్సు మంజూరు చేయబడిన సందర్భములో అనుసూచి-II బొగ్గు గనులు ఒక్కొక్క దానికి సంబంధించి నియతము చేయబడిన తేదీన మరియు అట్టి తేదీ నుండి కేంద్ర ప్రభుత్వము లేదా కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలో గల ఒక కంపెనీ, రాష్ట్ర ప్రభుత్వమునకు చెందిన కౌలుదారు లేదా లైసెన్సుదారు అయినట్లుగా భావించబడవలెను మరియు అట్టి కౌలు లేదా లైసెన్సు కాలపరిమితి ఖనిజ రాయితీ నియమావళి, 1960 క్రింద రాష్ట్ర ప్రభుత్వంచే కౌలు లేదా లైసెన్సు కొరకు అట్టి మంజూరు చేయబడగలిగి ఉండినట్టి గరిష్ఠ కాలపరిమితిగా ఉండవలెను మరియు అటు పిమ్మట ఉపరితల, భూగర్భ మరియు ఇతర హక్కులతో సహా అట్టి గని కౌలు క్రింద అన్ని హక్కులు కేంద్ర ప్రభుత్వమునకు లేదా కేంద్ర ప్రభుత్వ యాజమాన్యములో గల కంపెనీకి బదిలీ చేయబడినట్లుగా లేదా నిహితం కాబడినట్లుగా భావించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించినట్టి ఏదేని కౌలు లేదా లైసెన్సు గడువు ముగిసిన మీదట, ఖనిజ రాయితీ నియమావళి, 1960 క్రింద నవీకరించదగునట్టి కౌలు లేదా లైసెన్సు గరిష్ఠ కాలపరిమితి కొరకు కేంద్ర ప్రభుత్వమును సంప్రదించి అట్టి కౌలు లేదా లైసెన్సు నవీకరించబడవలెను.

(3) ప్రజాహితము దృష్ట్యా ఉపయుక్తమని మరియు అవసరమని భావించినందుననూ మరియు ఉత్పన్నమయిన క్లిష్ట పరిస్థితి దృష్ట్యా, గనులు మరియు ఖనిజముల (అభివృద్ధి మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 1957 (1957లోని 68వది) క్రింద బొగ్గును కనుగొనడానికి లైసెన్సు లేదా గని కౌలును గడువుకు ముందుగానే రద్దు చేయుటకుగాను రాష్ట్ర ప్రభుత్వమునకు గల అధికారములను, అనుసూచి-I బొగ్గు గనులకు సంబంధించి ఈ చట్టము ప్రారంభపు తేదీ నుండి ఒక సంవత్సర కాలపరిమితికి లేదా కేంద్ర ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి ఇతర కాలావధిపాటు నిలిపి ఉంచవలెను.

హోదా కల్పించబడిన అభిరక్షకుని కేంద్ర ప్రభుత్వము నియమించుట.

18. (1) నియతము చేయబడిన తేదీనాడు మరియు అట్టి తేదీ నుండి వేలం [1][అనుసూచి-II బొగ్గు గనుల కేటాయింపు పూర్తి కానట్లైతే, బొగ్గు గని ఉత్పత్తిలో ఉన్నప్పుడు లేదా ఈ చట్టము క్రింద జారీచేసిన నిహితం చేసే ఉత్తరువు లేదా కేటాయింపు ఉత్తరువు రద్దు చేయబడినది] కేంద్ర ప్రభుత్వము అట్టి బొగ్గు గనులను నిర్వహించి మరియు పని చేయించుటకై కేంద్ర ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి ఎవరేని వ్యక్తిని ఒక హోదా కల్పించబడిన అభిరక్షకునిగా నియమించవలెను.

(2) హోదా కల్పించబడిన అభిరక్షకుడు, 8వ పరిచ్ఛేదముతో పాటు 4వ పరిచ్ఛేదము మరియు 5వ పరిచ్ఛేదము క్రింద సందర్భాన్నిబట్టి అట్టి బొగ్గు గనుల వేలం లేదా కేటాయింపు పూర్తి అయ్యేవరకు అధిసూచించబడునట్టి రీతిలో అట్టి అనుసూచి-I బొగ్గు గనులను పని చేయించి, నిర్వహించుటకై ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచించబడిన బొగ్గు గనుల విషయంలో కేంద్ర ప్రభుత్వము కొరకు మరియు దాని తరఫున వ్యవహరించవలెను.

అనుసూచి-II బొగ్గు గనులకు సంబంధించి హోదా కల్పించబడిన అభిరక్షకుని అధికారములు మరియు కృత్యములు.

19. (1) 18వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన హోదా కల్పించబడిన అభిరక్షకుడు, అనుసూచి-II బొగ్గు గనులలోని లేదా వాటికి చేరివున్న భూములన్నింటి నియంత్రణ మరియు స్వాధీనమును తీసుకొని, కేంద్ర ప్రభుత్వము తరఫున అనుసూచి-II బొగ్గు గనులకు సంబంధించిన బొగ్గు గనుల త్రవ్వక కార్యకలాపములు మరియు గని మౌలిక సదుపాయముల కొరకు ఉపయోగించుటకు హక్కు కలిగి ఉండవలెను.

(2) గని త్రవ్వక కార్యకలాపములు మరియు బొగ్గు ఉత్పత్తి కొనసాగేలా చూడడానికి గాను అవసరమగునట్టి కావలసిన సిబ్బందిని సమకూర్చుటకై నియతము చేయబడిన తేదీకి ముందు వెంటనే అనుసూచి-II బొగ్గు గనుల మరియు బొగ్గు గని త్రవ్వక కార్యకలాపముల నిర్వహణకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్నట్టి లోగడ కేటాయింపు పొందిన వ్యక్తులను లేదా ఎవరేని ఇతర వ్యక్తులను హోదా కల్పించబడిన అభిరక్షకుడు ఆదేశించవచ్చును.

---

1. 2020లోని 2వ చట్టపు 14వ పరిచ్ఛేదము ద్వారా "అనుసూచి-I బొగ్గుగనుల కేటాయింపు పూర్తికానట్లయితే"కు బదులుగా ఉంచబడినది (10-1-2020 నుండి అమలులోనికి వచ్చును).

(3) నియతము చేయబడిన తేదీకి ముందు ఏ సమయంలోనైనా చేసిన లావాదేవీకి చెందిన రాబడి ఉన్నట్టి కేసులు ఏమి ఉన్నప్పటికీ, అనుసూచి–II బొగ్గు గనులకు బకాయిగా ఉన్నట్టి ఏవేని పైకములను ఇతర వ్యక్తులందరినీ మినహాయించి హోదా కల్పించబడిన అభిరక్షకుడు స్వీకరించవలెను.

(4) హోదా కల్పించబడిన అభిరక్షకుడు, నియతము చేయబడిన తేదీకి ముందు అట్టి అనుసూచి–II బొగ్గు గనుల నిర్వహణ మరియు కార్యవ్యవహారములకు ఇన్‌ఛార్జీగా ఉన్నట్టి ఎవరేని లేదా అందరి వ్యక్తుల నుండి అనుసూచి–II బొగ్గు గనులకు మరియు బొగ్గు గని త్రవ్వక కార్యకలాపములకు చెందిన ఏవేని సమాచారము, రికార్డులు మరియు పత్రములను తెప్పించుకొనవచ్చును మరియు అట్టి వ్యక్తులు, అనుసూచి–II బొగ్గు గనులకు సంబంధించిన తమ అధీనంలో ఉన్నట్టి పత్రములనన్నింటినీ హోదా కల్పించబడినట్టి అభిరక్షకునికి అప్పగించుటకు బద్ధులై ఉండవలెను.

(5) హోదా కల్పించబడిన అభిరక్షకుడు, అనుసూచి–II బొగ్గు గనుల నిర్వహణ మరియు కార్యవ్యవహారములకు సంబంధించి అవసరమగునట్టి సలహాదారులను లేదా నిపుణులను నియమించుకొనవచ్చును.

(6) హోదా కల్పించబడిన అభిరక్షకుడు, విహితపరచబడునట్టి రీతిలో అట్టి వ్యక్తికి, ఏవేని అనుసూచి–II బొగ్గు గనుల నిర్వహణ మరియు కార్యవ్యవహారములను బదిలీ చేయవలెను.

(7) హోదా కల్పించబడిన అభిరక్షకుడు, విహితపరచబడునట్టి రీతిలో 18వ పరిచ్ఛేదము క్రింద అప్పగించబడిన బొగ్గు గనులకు సంబంధించి లోగడ కేటాయింపు పొందిన వ్యక్తిగానూ లేదా విజేత అయిన వేలంపాటదారుగాను వినియోగించునట్టి మరియు నెరవేర్చునట్టి హక్కులు, దాయిత్వములు మరియు బాధ్యతలను కలిగివుండవలెను.

(8) హోదా కల్పించబడిన అభిరక్షకుడు, ఈ పరిచ్ఛేదము క్రింద నిర్దిష్టపరచబడిన కృత్యముల పర్యవసానంగా లేదా ఆనుషంగికంగా ఉండునట్టి ఇతర కృత్యములను నిర్వహించుటకు అధికారమును కలిగివుండవలెను.

(9) ప్రస్తుతము అమలులో ఉన్నట్టి ఏదేని ఇతర చట్టములో ఏమి ఉన్నప్పటికీ, హోదా కల్పించబడిన అభిరక్షకుడు ఈ చట్టము క్రింద తన అధికారములు లేదా తన కృత్యముల నిర్వహణను పురస్కరించుకొని ఆయా సమయములలో కేంద్ర ప్రభుత్వము వ్రాతపూర్వకంగా విధాన సమస్యలపై ఇచ్చునట్టి ఆదేశములకు బద్ధులై ఉండవలెను.

## అధ్యాయము - V

## కొన్ని ఏర్పాట్లు

కొన్ని ఏర్పాట్లను ఆమోదించుటకు కేంద్ర ప్రభుత్వ అధికారము.

20. (1) [1][విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి] కేంద్ర ప్రభుత్వ ముందస్తు ఆమోదముతో మరియు విహితపరచబడునట్టి నియమముల ప్రకారము, ప్రజాహితములోని అవే అంతిమ ఉపయోగముల నిమిత్తం మరియు వ్యయ సామర్థ్యములను సాధించడానికిగానూ బొగ్గు గనిని పూర్తిగా వినియోగించుకొనుటకై ఇతర విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి లేదా బొగ్గు లింకేజి హోల్డరుతో సందర్భాన్నిబట్టి కొన్ని ఒప్పందములను లేదా ఏర్పాట్లను కుదుర్చుకొనుటకు అర్హత కలిగి ఉండవలెను.

[2][(2) విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి విహితపరచబడునట్టి రీతిలో సాధారణ నిర్దిష్ట అంతిమ ఉపయోగములలో నిమగ్నమైన తన అనుబంధ లేదా హోల్డింగు కంపెనీ ఏదేని తన ప్లాంట్ల లేదా ప్లాంటు కొరకు ఒక ప్రత్యేక అనుసూచి-I బొగ్గు గని నుండి బొగ్గు గనిని కూడా ఉపయోగించుకొనవచ్చును.]

## అధ్యాయము - VI

## వివిధములు

భూసేకరణ.

21. (1) అనుసూచి-I బొగ్గు గనులకు సంబంధించి, భూసేకరణ, పునరావాస మరియు పునః పరిష్కారములో సముచిత నష్ట పరిహారము మరియు పారదర్శకత హక్కు చట్టము, 2013 (2013లోని 30వది) క్రింద ప్రస్తుతము ఉన్నట్టి అన్ని భూసేకరణ శాసనిక చర్యలు సదరు చట్టములోని నిబంధనల ప్రకారం అట్టి ప్రాంతాల విషయంలో కొనసాగవలెను.

(2) భూసేకరణ, పునరావాస మరియు పునః పరిష్కారములో సముచిత నష్ట పరిహారము మరియు పారదర్శకత హక్కు చట్టము, 2013 (2013లోని 30వది) క్రింద బొగ్గు గనులకు సంబంధించి భూసేకరణ శాసనిక చర్యలలో విషయాంశంకాని భూమికి చెందిన అన్ని అట్టి ప్రాంతముల విషయంలో బొగ్గును కలిగివున్న ప్రాంతములు (సేకరణ మరియు అభివృద్ధి) చట్టము, 1957 (1957లోని 20వది)ను అనుసరించి కేంద్ర ప్రభుత్వము ముందుకు సాగవచ్చును.

(3) భూసేకరణ పునరావాస మరియు పునః పరిష్కారములో సముచిత నష్టపరిహారము మరియు పారదర్శకత హక్కు చట్టము, 2013 (2013లోని 30వది)లోని నిబంధనల క్రింద భూసేకరణ కార్యవ్యవహారాలను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వములు మరియు అనుసూచి-I బొగ్గు గనులకు సంబంధించి సదరు చట్టములో విషయాంశం అయిన అట్టి అన్ని భూములు కూడా -

---

1. 2020లోని 2వ చట్టపు 15వ పరిచ్ఛేదము ద్వారా "విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి లేదా బొగ్గు లింకేజి హోల్డరు"కు బదులుగా ఉంచబడినది (10-1-2020 నుండి అమలులోనికి వచ్చును).
2. అదే చట్టపు 15వ పరిచ్ఛేదము ద్వారా ఉప-పరిచ్ఛేదము (2)కు బదులుగా ఉంచబడినది (10-1-2020 నుండి అమలులోనికి వచ్చును).

(ఎ) సదరు చట్టము క్రింద సేకరించినట్టి ఏదేని భూమిని లోగడ కేటాయింపు పొందిన వ్యక్తులకు బదిలీ చేయకూడదు;

(బి) నియతము చేయబడిన తేదీ వరకు భూసేకరణ కార్యవ్యవహారములను కొనసాగించవలెను;

(సి) నియతము చేయబడిన తేదీనాటికి విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తికి సందర్భాన్నిబట్టి నిహితం కానట్టి అనుసూచి-I బొగ్గు గనుల కొరకు భూసేకరణ శాసనిక చర్యలను కేంద్ర ప్రభుత్వము కొరకు మరియు తరఫున కొనసాగించవలెను;

(డి) నియతము చేయబడిన తేదీ తరువాత నిహితము లేదా కేటాయింపు, సందర్భాన్నిబట్టి చేసిన మీదట విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి తరఫున అట్టి భూసేకరణ శాసనిక చర్యలు కొనసాగవలెను.

అదనపు సుంకమును వసూలు చేయుట.

22. అనుసూచి-II బొగ్గు గనికి చెందిన లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి నిర్దిష్ట సమయంలోగా అదనపు సుంకమును కేంద్ర ప్రభుత్వం వద్ద డిపాజిటు చేయడానికి విఫలం చెందినట్లయితే, అప్పుడు అట్టి అదనపు సుంకమును భూమి శిస్తు క్రింద వసూలు చేయబడవలెను.

కొన్ని అపరాధములకు శాస్తులు.

23. ఎవరేని వ్యక్తి-

(ఎ) కేంద్ర ప్రభుత్వము లేదా హోదా కల్పించబడిన అభిరక్షకునిచే అనుసూచి-I బొగ్గు గనులను స్వాధీనం చేసుకొనుటలోనూ లేదా వాటి నిర్వహణ మరియు కార్యవ్యవహారంలోనూ ఆటంకం లేదా ఏదేని అవరోధంను కలుగజేసినట్లయితే; లేదా

(బి) హోదా కల్పించబడిన అభిరక్షకుడు నియమించబడిన యాజమాన్యం విషయంలో అనుసూచి-I బొగ్గు గనులు మరియు బొగ్గు గని త్రవ్వక కార్యకలాపములకు సంబంధించి అతని స్వాధీనంలో ఉన్నట్టి ఏదేని లెక్కల పుస్తకములు, రిజిస్టర్లు లేదా ఏదేని ఇతర పత్రమును హోదా కల్పించబడిన అభిరక్షకునికి అప్పగించుటకు విఫలమైనట్లయితే; లేదా

(సి) ఏదేని గని మౌలిక సదుపాయమును లేదా బొగ్గు నిల్వను ధ్వంసం చేయడం లేదా దుర్వినియోగం చేసినట్లయితే; లేదా

(డి) అట్టి బొగ్గు గనికి చెందిన ఏదేని ఆస్తిని ఉంచుకొనుట లేదా తొలగించుట లేదా ధ్వంసం చేయుట చేసినట్లైతే, అతను మరియు కంపెనీకి చెందిన ఎవరేని అశ్రద్ధ వహించిన అధికారి, రెండు సంవత్సరముల కాలావధి వరకు విస్తరించగల కారావాస శిక్ష లేదా రోజుకు లక్ష రూపాయల కనీస జరిమానాతో మరియు అట్టి వైఫల్యం కొనసాగిన సందర్భంలో అట్లు కొనసాగిన ప్రతి రోజు ఒక్కింటికీ గరిష్ఠంగా రెండు లక్షల రూపాయల జరిమానాతోనూ లేదా అపరాధ స్వభావముపై ఆధారపడి రెండిటితోనూ శిక్షింపబడదగి ఉండవలెను.

కేంద్ర ప్రభుత్వ ఆదేశములను పాటించుటకు వైఫల్యం చెందినందుకు శాస్తి.

24. ఎవరేని వ్యక్తి, కేంద్ర ప్రభుత్వము లేదా నామనిర్దేశము చేయబడిన అధికారి లేదా హోదా కల్పించబడిన అభిరక్షకుడు ఇచ్చిన ఆదేశమును సబబైన కారణం లేకుండా పాటించుటలో విఫలమయినట్లయితే, ఒక లక్ష రూపాయల జరిమానాతోనూ మరియు అట్టి వైఫల్యం కొనసాగిన సందర్భంలో అట్టి కొనసాగిన సమయంలో అపరాధ స్వభావముపై ఆధారపడి, ప్రతి రోజు ఒక్కింటికీ గరిష్ఠంగా రెండు లక్షల రూపాయల జరిమానాతోనూ అతను శిక్షింపబడదగి ఉండవలెను.

కంపెనీలచే అపరాధములు.

25. (1) ఈ చట్టము క్రింద కంపెనీచే అపరాధము చేయబడినపుడు, అట్టి అపరాధము చేయబడిన సమయంలో ఇన్‌ఛార్జీగా ఉన్నట్టి మరియు కంపెనీ వ్యవహారమును నిర్వహించుటకు బాధ్యతవహించిన ప్రతి వ్యక్తి, అదే విధముగా కంపెనీ అపరాధ కారణముగా దోషిగా పరిగణించబడవలెను మరియు ఆ ప్రకారముగా చర్య తీసుకొనబడి, శిక్షింపబడుటకు బాధ్యత వహించవలెను.

అయితే, తనకు తెలియకుండా ఆ అపరాధము చేయబడినదనీ మరియు అట్టి అపరాధము చేయుటను నివారించుటకై తగిన అన్ని జాగ్రత్తలను తాను తీసుకొనుట జరిగినదనీ అతను నిరూపించినట్లయితే ఎవరేని అట్టి వ్యక్తిని ఈ ఉప-పరిచ్ఛేదములో ఉన్నదేదీ ఏ శిక్షకును అర్హునిగా చేయదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికీ, ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమును కంపెనీ చేసినపుడు మరియు అట్టి అపరాధము కంపెనీకి చెందిన ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేదా ఇతర అధికారి సమ్మతి లేదా తెలిసి ఉపేక్షించుట వలన చేయబడినదనీ లేదా అతని నిర్లక్ష్యమునకు ఆపాదించదగినదని నిరూపించబడినట్లయితే, అట్టి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేదా ఇతర అధికారి, అపరాధమునకు దోషిగా పరిగణించబడవలెను. మరియు ఆ ప్రకారముగా చర్య తీసుకొనబడి, శిక్షింపబడుటకు బాధ్యత వహించవలెను.

అపరాధముల సంజ్ఞేయము.

26. కేంద్ర ప్రభుత్వము లేదా నామనిర్దేశము చేయబడిన ప్రాధికారి లేదా హోదా కల్పించబడిన అభిరక్షకునిచే ఇందు కోసం అధికారమీయబడిన వ్యక్తిచే వ్రాతపూర్వకంగా చేయబడిన ఫిర్యాదుపై తప్ప ఈ చట్టము లేదా దాని క్రింద చేయబడిన ఏవేని నియమముల క్రింద శిక్షింపబడదగు ఏ అపరాధమునైన ఏ న్యాయస్థానము గాని సంజ్ఞేయము చేయరాదు, తీసుకొనరాదు.

వివాదముల పరిష్కారము మరియు సివిలు న్యాయస్థానముల పరిధికి అడ్డంకి.

27. (1) కేంద్ర ప్రభుత్వము, నామనిర్దేశము చేయబడిన ప్రాధికారి లేదా చెల్లింపు కమీషనరు లేదా హోదా కల్పించబడిన అభిరక్షకుని యొక్క ఏదేని చర్య కారణంగా ఉత్పన్నమయిన ఏదేని వివాదము లేదా విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తి మరియు లోగడ కేటాయింపు పొందిన వ్యక్తికి మధ్య చట్టమునకు సంబంధించి ఏదేని అంశము కారణంగా ఉత్పన్నమయిన ఏదేని వివాదము, బొగ్గును కలిగివున్నట్టి ప్రాంతముల (సేకరణ మరియు అభివృద్ధి) చట్టము, 1957 (1957లోని 20వది) క్రింద ఏర్పాటు చేయబడిన ట్రిబ్యునల్‌చే న్యాయ నిర్ణయము చేయబడవలెను.

(2) ప్రస్తుతమున్న చట్టమునకు సంబంధించిన ఏదేని వివాద అంశము కారణంగా ఉత్పన్నమయిన లేదా శంకించబడిన ఏదేని వివాదము ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన ట్రిబ్యునలుచే న్యాయ నిర్ణయము చేయబడవలెనని కేంద్ర ప్రభుత్వము భావించినపుడు, అట్టి వివాదమును లేదా దానికి సంబంధించినట్లుగా అగుపడు లేదా అట్టి వివాదమునకు సంబంధించిన ఏదేని విషయమును న్యాయ నిర్ణయము కొరకు కేంద్ర ప్రభుత్వము వ్రాతపూర్వక ఉత్తరువు ద్వారా ట్రిబ్యునలుకు పంపించవచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన ట్రిబ్యునలు, వివాదపు కక్షిదారులను విచారించిన తరువాత వివాదము దాఖలు లేదా నిర్దేశము తేదీ నుండి తొంభై దినముల కాలావధిలోగా వ్రాతపూర్వకంగా ఒక అవార్డును జారీ చేయవలెను.

(4) చట్టము ప్రారంభం తరువాత మరియు అప్పటి నుండి సర్వోన్నత న్యాయస్థానము మరియు ఉన్నత న్యాయస్థానము మినహా ఏ ఇతర న్యాయస్థానము లేదా ఇతర ప్రాధికార సంస్థ చట్టమునకు సంబంధించిన విషయములకు సంబంధించి ఎట్టి అధికార పరిధిని కలిగి ఉండకూడదు లేదా అధికారములను లేదా ప్రాధికారమును వినియోగించకూడదు.

సద్భావముతో తీసుకొనిన చర్యకు రక్షణ.

28. ఈ చట్టము క్రింద సద్భావముతో చేసిన లేదా చేయుటకు ఉద్దేశించిన దేని విషయములోనైనను, కేంద్ర ప్రభుత్వము, నామనిర్దేశము చేయబడిన ప్రాధికారి, చెల్లింపు కమీషనరు లేదా హోదా కల్పించబడిన అభిరక్షకుడు లేదా వారి తరపున వ్యవహరించే ఎవరేని వ్యక్తిపై ఎట్టి దావా, అభియోగము లేక ఇతర శాసనిక చర్య ఉండరాదు.

చట్టమును అధిగమించుటకై ప్రభావము కలిగివుండుట.

29. ప్రస్తుతము అమలులో ఉన్నట్టి ఏదేని ఇతర శాసనములో లేదా ఏదేని అట్టి శాసనము రీత్యా ప్రభావమును కలిగివున్నట్టి ఏదేని దస్తావేజులో ఉన్నదానికి అసంగతంగా ఏమి ఉన్నప్పటికీ ఈ చట్టములోని నిబంధనలు ప్రభావమును కలిగి ఉండవలెను.

అనుసూచి-IVలో ఉన్నట్టి కొన్ని చట్టముల సవరణ.

30. ఈ చట్టము ప్రారంభం తరువాత మరియు బొగ్గు గనుల (జాతీయాకరణ) చట్టము, 1973 (1973లోని 26వది) మరియు గనులు మరియు ఖనిజముల (అభివృద్ధి మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 1957 (1957లోని 67వది), అనుసూచి-IVలో నిబంధించబడిన రీతిలో సవరించబడినట్లు ఉండవలెను.

నియమములను చేయుటకు అధికారము.

31. (1) కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో ప్రకటన ద్వారా మరియు లోగడ ప్రచురణ షరతుకు లోబడి ఈ చట్టములోని నిబంధనలను అమలుజరుపుట కొరకు నియమములను చేయవచ్చును.

(2) ముఖ్యంగాను మరియు పైన పేర్కొనబడిన అధికారము యొక్క సాధారణ వ్యాపకతకు భంగము వాటిల్లకుండాను ఈ క్రింది అన్నీ లేక ఏవేని విషయములకు సంబంధించి అట్టి నియమములను సమకూర్చవచ్చును, అవేవనగా,-

(ఎ) 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద బహిరంగ వేలం ద్వారా అనుసూచి-I బొగ్గు గనుల కేటాయింపు తీరు మరియు ఫీజు వివరములు;

(బి) 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ముందుగా వెళ్ళి భూపరిశీలన అనుమతి, [1][కనుగొనడానికి లైసెన్సు, గని కౌలు లేదా కనుగొనడానికి లైసెన్సు సహిత గని కౌలు] మంజూరు కొరకు నిబంధనలు, షరతులు మరియు పోటీ వేలంపాట రీతి మరియు షరతులు;

(సి) 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద వేలంలో అర్హులు కావడానికి విధివిధానములు మరియు ఒక బొగ్గు లింకేజిని కలిగివున్నట్టి ఒక కంపెనీకి సంబంధించి పెట్టుబడి మొత్తము;

(డి) 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి అదనపు సుంకమును చెల్లించవలసి ఉండునట్టి కాలావధి;

(ఇ) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఒక ప్రభుత్వ కంపెనీ లేదా కార్పొరేషనుకు కేటాయింపులు చేయడానికై కేటాయింపు ఉత్తరువు;

(ఎఫ్) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నామనిర్దేశము చేయబడిన ప్రాధికారి యొక్క అధికారములు;

(జి) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద అనుసూచి-I బొగ్గు గనుల వేలం లేదా కేటాయింపు విధానము మరియు విహితంచేయు లేదా కేటాయింపు చేయు ఉత్తరువులు;

(హెచ్) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (6) క్రింద నామనిర్దేశము చేయబడిన ప్రాధికారి మరియు ఇతర అధికారులు మరియు సిబ్బంది జీత భత్యములు మరియు ఇతర సేవా షరతులూ నిబంధనలూ;

(ఐ) 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద వేలం వేయబడు అనుసూచి-I బొగ్గు గనులకు చెందిన వివరములను అధిసూచించు విధానము మరియు లోగడ కేటాయింపు పొందిన వ్యక్తులు అవసరమయిన సమాచారమును సమకూర్చుట;

(జె) 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద వేలం నిర్వహణ మరియు విహితం చేయు ఉత్తరువు చేయు విధము;

(కె) 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) క్రింద నామనిర్దేశం చేయబడిన ప్రాధికారి కనీసపు ధరను నిర్ధారించుట;

(ఎల్) 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (6) క్రింద బ్యాంకు గ్యారెంటీని సమకూర్చు రీతి మరియు విధానము మరియు అట్టి బ్యాంకు గ్యారెంటీ సమకూర్చవలసి ఉండునట్టి సమయము;

---

1. 2020లోని 2వ చట్టపు 16వ పరిచ్ఛేదము ద్వారా "కనుగొనడానికి లైసెన్సు లేదా గని కౌలు"కు బదులుగా ఉంచబడినది (10-1-2020 నుండి అమలులోనికి వచ్చును).

[1][(ఎల్ఎ) 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద నిహితం చేసే ఉత్తరువు లేదా కేటాయింపు ఉత్తరువు పరిసమాప్తి చేయు రీతి;]

(ఎమ్) 9వ పరిచ్ఛేదము క్రింద ప్రాధాన్యతా చెల్లింపుల బట్వాడా తీరు;

(ఎన్) 10వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5)కు మొదటి వినాయింపు క్రింద చరాస్తి కొరకు లోగడ కేటాయింపు పొందిన వ్యక్తి లేదా లోగడ కేటాయింపు పొందిన వ్యక్తితో ఒప్పందమును కలిగివున్నట్టి మూడవ కక్షిదారుచే చరాస్తి హక్కు నిరూపణ తీరు;

(ఓ) 10వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5)కు రెండవ వినాయింపు క్రింద చరాస్తికి చెందిన అమ్మకపు రాబడుల నుండి నష్ట పరిహారమును స్వీకరించు రీతి;

(పి) 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద లోగడ కేటాయింపు పొందిన ఎవరేని వ్యక్తికి సంబంధించిన నష్ట పరిహారము నుండి హామీ పొందిన ఋణదాత చెల్లించిన తీరు;

(క్యూ) 14వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) క్రింద అనుసూచి-II బొగ్గు గనులకు చెందిన లోగడ కేటాయింపు పొందిన వ్యక్తుల నుండి కేంద్ర ప్రభుత్వముచే అదనపు సుంకమును వసూలు చేయు తీరు;

(ఆర్) 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద చెల్లింపుల కమీషనరు మరియు ఇతర అధికారులు మరియు సిబ్బంది జీత భత్యములు మరియు ఇతర సేవా షరతులు నిబంధనలూ;

(ఎస్) 16వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద లోగడ కేటాయింపు పొందిన వ్యక్తికి చెల్లించదగు నష్ట పరిహార నిర్ధారణ మరియు నామనిర్దేశం చేయబడిన ప్రాధికారి వద్ద రిజిస్టరు చేయబడిన విక్రయ దస్తావేజులను దాఖలు చేయు రీతి;

(టి) 16వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద అనుసూచి-Iకి సంబంధించి గని మౌలిక సదుపాయముల కొరకు నష్ట పరిహార నిర్ధారణ మరియు దానిని శాసన పరముగా ఆడిటు చేయబడిన ఆస్తి-అప్పుల పట్టికలో తెలియజేసిన విధానము;

(యు) 19వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (6) క్రింద హోదా కల్పించబడిన అభిరక్షకునిచే ఏదేని అనుసూచి-II బొగ్గు గనుల నిర్వహణ మరియు అమలును బదిలీచేయు పద్ధతి;

---

1. 2020లోని 2వ చట్టపు 16వ పరిచ్ఛేదము ద్వారా చొప్పించబడినది (10-1-2020 నుండి అమలులోనికి వచ్చును).

(వి) 19వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (7) క్రింద హోదా కల్పించబడిన అభిరక్షకుని హక్కులు, దాయిత్వములు మరియు బాధ్యతలను వినియోగించు మరియు నిర్వర్తించు రీతి;

(డబ్ల్యు) 20వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నిర్దిష్టపరచబడిన అంతిమ ఉపయోగములకై బొగ్గు గనిని సంపూర్ణంగా వినియోగించుట కొరకు ఒప్పందములు లేదా ఏర్పాట్లకు సదుపాయము కల్పించు రీతి;

(ఎక్స్) 20వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ఏవేని దాని ప్లాంట్ల కొరకు విజేత అయిన వేలంపాటదారు లేదా కేటాయింపు పొందిన వ్యక్తిచే బొగ్గు గని వాడుక రీతి;

(వై) విహితపరచబడవలసిన అవసరమున్నట్టి లేదా విహితపరచబడునట్టి ఏదేని ఇతర విషయము.

(3) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమము మరియు జారీ చేయబడిన ప్రతి అధిసూచనను అది చేయబడిన వెంటనే అపుడు పార్లమెంటు అధివేశనము నందున్నచో ఒక్కొక్క సభ సమక్షమున మొత్తము ముప్పై దినముల కాలావధి పాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే అధివేశనములో గాని, రెండు లేక అంతకంటే ఎక్కువ అనుక్రమ అధివేశనములలో గాని చేరి ఉండవచ్చును మరియు పైన పేర్కొనబడిన అధివేశనము లేదా వెనువెంటనే వచ్చు అధివేశనము లేదా అవ్యవహితముగా వచ్చు అధివేశనములు ముగియడానికి ముందుగా నియమము లేదా అధిసూచనలో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సభలు అంగీకరించినట్లైతే, లేదా అట్టి నియమము లేదా అధిసూచన చేయబడకూడదని ఉభయ సభలు అంగీకరించినచో, అట్టి నియమము లేదా అధిసూచన అటు పిమ్మట అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగివుండును లేదా సందర్భానుసారంగా అమలును కోల్పోవును. అయినప్పటికీ, ఏదేని అట్టి మార్పుగాని లేదా రద్దుగాని అట్టి నియమము లేదా అధిసూచన క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకు భంగము కలిగించదు.

ఇబ్బందులను తొలగించుటకు అధికారము.

32. (1) ఈ చట్టపు నిబంధనలను అమలు పరచుటలో ఏదేని ఇబ్బంది ఏర్పడినచో, ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేకుండునట్టియు ఆ ఇబ్బందిని తొలగించు నిమిత్తము అవసరమని లేదా ఉపయుక్తమని తోచునట్టి నిబంధనలను అధికారిక రాజపత్రములో ప్రచురించబడిన ఉత్తరువు ద్వారా కేంద్ర ప్రభుత్వము చేయవచ్చును:

అయితే, ఈ చట్టము ప్రారంభమైన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావధి ముగిసిన తరువాత అట్టి ఏ ఉత్తరువు చేయబడరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తరువు, అది చేయబడిన తరువాత వెంటనే పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షమున ఉంచబడవలెను.

రద్దు మరియు వ్యావృత్తి.

33. (1) బొగ్గు గనుల (ప్రత్యేక నిబంధనలు) రెండవ అధ్యాదేశము, 2014 (2014లోని 7వ అధ్యాదేశము) ఇందు మూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దుతో నిమిత్తము లేకుండా సదరు అధ్యాదేశము క్రింద చేయబడిన లేదా తీసుకొనబడిన ఏదేని చర్య 2014, ఆగష్టు 25న సర్వోన్నత న్యాయస్థానము ఇచ్చిన తీర్పు మరియు 2014 సెప్టెంబరు, 24వ తేదీన రిట్ పిటిషను (క్రిమినలు) నెం.120/2012లో జారీచేసిన దాని ఉత్తరువుకు భంగము వాటిల్లకుండా ఈ చట్టములోని అనుగుణమైన నిబంధనల క్రింద చేయబడినట్లు లేదా తీసుకొనబడినట్లు భావించబడవలెను.

## అనుసూచి-I
## (3(1)(పి) పరిచ్ఛేదమును చూడుము)

| వరుస సంఖ్య | బొగ్గు గని/బ్లాకు పేరు | లోగడ కేటాయింపు పొందిన వారి పేరు | బొగ్గు గని/బ్లాకు ఉన్న రాష్ట్రము |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | తాడిచెర్ల-I | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి కార్పొరేషన్ లిమిటెడ్ | తెలంగాణ |
| 2. | అనెస్టిపాలి | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి కార్పొరేషన్ లిమిటెడ్ | తెలంగాణ |
| 3. | పున్‌కుల-చిల్కా | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి కార్పొరేషన్ లిమిటెడ్ | తెలంగాణ |
| 4. | పెనగడ్డప్ప | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి కార్పొరేషన్ లిమిటెడ్ | తెలంగాణ |
| 5. | నమ్‌చిక్ నమ్‌ఫుక్ | అరుణాచల్‌ప్రదేశ్ ఖనిజాభివృద్ధి మరియు వర్తక కార్పొరేషన్ | అరుణాచల్‌ప్రదేశ్ |
| 6. | సయాంగ్ | ఏఇఎస్ ఛత్తీస్‌గఢ్ ఇంధన ప్రైవేటు లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 7. | రాజ్‌గమార్ దిప్సిడె (డియవనార) | ఏపిఐ ఇస్పాత్ మరియు పవర్‌టెక్ ప్రైవేటు లిమిటెడ్, సి.జి స్పాంజ్ తయారీదారుల కంసార్టియం కోల్‌ఫీల్డ్ ప్రైవేటు లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 8. | దుర్గాపూర్-II/ తరైమార్ | భారత్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 9. | దాటిమ | బినాని సిమెంట్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 10. | తార | ఛత్తీస్‌గఢ్ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 11. | గరె-పాల్మ, సెక్టర్-I | ఛత్తీస్‌గఢ్ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 12. | శంకర్‌పూర్ భాట్‌గాన్-II ఎక్స్‌టెన్షన్ | ఛత్తీస్‌గఢ్ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 13. | సోంధియా | ఛత్తీస్‌గఢ్ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 14. | పర్సా | ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర విద్యుత్ బోర్డు | ఛత్తీస్‌గఢ్ |
| 15. | విజయ్ సెంట్రల్ | కోల్ ఇండియా లిమిటెడ్, ఎస్‌కెఎస్ ఇస్పాత్ మరియు పవర్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 16. | గిధ్‌మురి | ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర విద్యుత్ బోర్డు | ఛత్తీస్‌గఢ్ |
| 17. | పటూరియా | ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర విద్యుత్ బోర్డు | ఛత్తీస్‌గఢ్ |
| 18. | దుర్గాపూర్-II/సర్య | డిబి పవర్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 19. | భాస్కర్‌పర | ఎలక్ట్రోథెర్మ్ (ఇండియా) లిమిటెడ్ గ్రాసిమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 20. | వెస్ట్ ఆఫ్ ఉమారియ | సైనిక్ ఫైనాన్స్ మరియు ఇండస్ట్రీస్ లిమిటెడ్ (పూర్వపు గరుడ క్లేస్ లిమిటెడ్) | ఛత్తీస్‌గఢ్ |
| 21. | మోర్గ II | గుజరాత్ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ | ఛత్తీస్‌గఢ్ |

| | | | |
|---|---|---|---|
| 22. | గరె–పాల్మా సెక్టర్–III | గోవా పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ | ఛత్తీస్‌గఢ్ |
| 23. | మదన్‌పూర్ సౌత్ | హిందూస్థాన్ జింక్ లిమిటెడ్, అక్షయ ఇన్‌వెస్ట్‌మెంట్ ప్రైవేటు లిమిటెడ్, ఛత్తీస్‌గఢ్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్, ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎంఎస్‌పి స్టీల్ మరియు పవర్ లిమిటెడ్, ఛత్తీస్‌గఢ్ క్యాప్టివ్ కోల్ మైనింగ్ లిమిటెడ్ (ఐదు కంపెనీల కన్సార్టియం) | ఛత్తీస్‌గఢ్ |
| 24. | నాకియా–I | ఇస్పాత్ గోదావరి లిమిటెడ్, ఇండ్ ఆగ్రో సినర్జీ లిమిటెడ్, శ్రీ నకోడా ఇస్పాత్ లిమిటెడ్, వందన గ్లోబల్ లిమిటెడ్, శ్రీబజరంగ్ పవర్ మరియు ఇస్పాత్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 25. | నాకియా–II | ఇస్పాత్ గోదావరి, ఇండ్ ఆగ్రో సినర్జీ, శ్రీ నకోడా ఇస్పాత్, వందన గ్లోబల్ లిమిటెడ్, శ్రీబజరంగ్ పవర్ మరియు ఇస్పాత్ లిమిటెడ్. | ఛత్తీస్‌గఢ్ |
| 26. | గరె–పాల్మా–IV/4 | జైస్వాల్ నెకో లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 27. | గరె–పాల్మా–IV/8 | జైస్వాల్ నెకో లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 28. | గరె–పాల్మా–IV/2 | జిందాల్ పవర్ లిమిటెడ్ (ప్రస్తుతం జిందాల్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్) | ఛత్తీస్‌గఢ్ |
| 29. | గరె–పాల్మా–IV/3 | జిందాల్ పవర్ లిమిటెడ్ (ప్రస్తుతం జిందాల్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్) | ఛత్తీస్‌గఢ్ |
| 30. | గరె–పాల్మా–IV/1 | జిందాల్ స్ట్రిప్స్ లిమిటెడ్ (ప్రస్తుతం జిందాల్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్) | ఛత్తీస్‌గఢ్ |
| 31. | గరె–పాల్మా–IV/6 | జిందాల్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్ నల్వా స్పాంజ్ ఐరన్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 32. | ఫతేపూర్ ఈస్ట్ | జెఎల్‌డి యవత్‌మాల్ ఎనర్జీ లిమిటెడ్, ఆర్‌కెఎం పవర్‌జెన్ ప్రైవేటు లిమిటెడ్, విసా పవర్ లిమిటెడ్, గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేటు లిమిటెడ్, వందన విద్యుత్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 33. | మోర్గ–I | మధ్యప్రదేశ్ స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 34. | మోర్గ–III | మధ్యప్రదేశ్ స్టేట్ మినరల్ కార్పొరేషను లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 35. | మోర్గ–IV | మధ్యప్రదేశ్ స్టేట్ మినరల్ కార్పొరేషను లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 36. | గరె–పాల్మా సెక్టర్–II | మహారాష్ట్ర స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, తమిళనాడు రాష్ట్ర విద్యుత్ బోర్డు | ఛత్తీస్‌గఢ్ |
| 37. | గరె–పాల్మా–IV/5 | మోనెట్ ఇస్పాత్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 38. | రాజ్‌గమార్ డిప్సైడ (పులకదిహా నాల దక్షిణ) | మోనెట్ ఇస్పాత్ మరియు ఎనర్జీ లిమిటెడ్ టాప్ వర్త్ స్టీల్ ప్రైవేటు లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |

| | | | |
|---|---|---|---|
| 39. | తలైపాలి | నేషనల్ థర్మల్ పవర్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 40. | చోటియా | ప్రకాష్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 41. | గరె-పాల్మా-IV/7 | రాయ్‌పూర్ అల్లాయస్ మరియు స్టీల్ లిమిటెడ్ (ప్రస్తుతం శార్దా ఎనర్జీ మరియు మినరల్ లిమిటెడ్) | ఛత్తీస్‌గఢ్ |
| 42. | పర్సా ఈస్ట్ | రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌ఆర్‌వియుఎన్‌ఎల్) | ఛత్తీస్‌గఢ్ |
| 43. | కేస్ల నార్త్ | రతి ఉద్యోగ్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 44. | కాంట బాసన్ | రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌ఆర్‌వియుఎన్‌ఎల్) | ఛత్తీస్‌గఢ్ |
| 45. | పంచ్‌బహాని | శ్రీ రాధే ఇండస్ట్రీస్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 46. | ఫతేపూర్ | ఎస్‌కెఎస్ ఇస్పాత్ మరియు పవర్ లిమిటెడ్, ప్రకాష్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 47. | మదన్‌పూర్ (నార్త్) | అల్ట్రాటెక్ లిమిటెడ్, సింఘాల్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్, నవభారత్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్, వందన ఎనర్జీ మరియు స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రకాష్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అంజని స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్, ఛత్తీస్‌ఘడ్ కాప్టివ్ కోల్ మైనింగ్ లిమిటెడ్. (ఐదు కంపెనీల కన్సార్టియం) | ఛత్తీస్‌గఢ్ |
| 48. | బ్రిందా | అభిజీత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 49. | సాసాయ్ | అభిజీత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 50. | మెరల్ | అభిజీత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 51. | సెరేగర్హా | ఆర్సెలార్ మిట్టల్ ఇండియా లిమిటెడ్, జీవీకె పవర్ (గోవింద్వాల్ సాహెబ్) లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 52. | పటాల్ ఈస్ట్ | భూషణ్ పవర్ మరియు స్టీల్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 53. | సారియా కోయితండ్ | బీహార్ రాజ్య ఖనిజ్ వికాస్ నిగం (బిఆర్‌కెవిఎన్) పాట్నా | ఝార్ఖండ్ |
| 54. | మాచెర్‌కుందా | బీహార్ స్పాంజి ఐరన్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 55. | బ్రహ్మాదిహ | క్యాస్ట్రన్ టెక్నాలజీస్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 56. | మహువాగార్హి | కలకత్తా ఎలక్ట్రిసిటీ సప్లయ్ కార్పొరేషన్ లిమిటెడ్ (సిఇఎస్‌సి) జాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 57. | చితార్‌పూర్ | కార్పొరేట్ ఇస్పాత్ అల్లాయస్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 58. | సహర్‌పుర్ జమార్పని | దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ | ఝార్ఖండ్ |
| 59. | లాల్‌ఘర్ (నార్త్) | డోమ్‌కో స్మోక్‌లెస్ ఫ్యూయల్ ప్రైవేట్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 60. | పర్‌బత్‌పూర్ -సెంట్రల్ | ఎలక్ట్రోస్టీల్ క్యాస్టింగ్స్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |

| | | | |
|---|---|---|---|
| 61. | చక్లా | ఎస్సార్ పవర్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 62. | అశోక్ కర్‌కట్టా | | |
| | సెంట్రల్ | ఎస్సార్ పవర్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 63. | జైనగర్ | గుజరాత్ మినరల్ అభివృద్ధి కార్పొరేషన్ (జీఎండిసి) | ఝార్ఖండ్ |
| 64. | టోకిసూద్ నార్త్ | జీవికె పవర్ (గోవింద్వాల్ సాహెబ్) లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 65. | తుబెడ్ | హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్, టాటా పవర్ కపెనీ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 66. | మొయిత్రా | జైస్వాల్ నెకో లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 67. | నార్త్‌దాదు | ఝార్ఖండ్ ఇస్పాత్ ప్రైవేట్ లిమిటెడ్, పవన్‌జై స్టీల్ మరియు పవర్ లిమిటెడ్, ఎలక్ట్రోస్టీల్ క్యాస్టింగ్స్ లిమిటెడ్, ఆధునిక్ అల్లాయస్ మరియు పవర్ లిమిటెడ్. | ఝర్ఖండ్ |
| 68. | బన్హార్‌డిహ | ఝార్ఖండ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ | ఝార్ఖండ్ |
| 69. | సుగియా క్లోజ్డ్ మైన్ | ఝార్ఖండ్ స్టేట్ మినరల్ అభివృద్ధి కార్పొరేషన్ | ఝార్ఖండ్ |
| 70. | రౌతా క్లోజ్డ్ మైన్ | ఝార్ఖండ్ స్టేట్ మినరల్ అభివృద్ధి కార్పొరేషన్ | ఝార్ఖండ్ |
| 71. | బురక్‌హాప్ స్మాల్ పాచ్ | ఝార్ఖండ్ స్టేట్ మినరల్ అభివృద్ధి కార్పొరేషన్ | ఝార్ఖండ్ |
| 72. | పింద్రా–దేబిపూర్– | | |
| | ఖావ్‌తాండ్ | ఝార్ఖండ్ స్టేట్ మినరల్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 73. | లాటేహార్ | ఝార్ఖండ్ స్టేట్ మినరల్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 74. | పత్రాటు | ఝార్ఖండ్ స్టేట్ మినరల్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 75. | రాబోదిహ్ ఓసిపి | ఝార్ఖండ్ స్టేట్ మినరల్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 76. | జోగేశ్వర్ మరియు | | |
| | ఖాస్‌జోగేశ్వర్ | ఝార్ఖండ్ స్టేట్ మినరల్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ | ఝార్ఖండ్ |
| 77. | జిత్‌పూర్ | జిందాల్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 78. | అమర్‌కొండ | జిందాల్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్, | |
| | ముర్గదంగల్ | గగన్ స్పాంజ్ ఐరన్ ప్రైవేటు లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 79. | ఉర్మా పహరిటోల | ఝార్ఖండ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్, బీహార్ స్టేట్ మినరల్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 80. | రోహ్నా | జెఎస్‌డబ్ల్యు స్టీల్ లిమిటెడ్, భూషణ్ పవర్ మరియు స్టీల్ లిమిటెడ్, జై బాలాజీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 81. | గోమియా | మెటల్స్ మరియు మినరల్స్ ట్రేడింగ్ కార్పొరేషన్ | ఝార్ఖండ్ |
| 82. | రాజ్‌హార నార్త్ (సెంట్రల్ మరియు ఈస్టర్న్) | ముకుంద్ లిమిటెడ్, విని ఐరన్ మరియు స్టీల్ ఉద్యోగ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 83. | దుమ్రి | నీలాచల్ ఐరన్ మరియు పవర్ లిమిటెడ్ బజరంగ్ ఇస్పాత్ ప్రైవేట్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 84. | కేరందరి | నేషనల్ థర్మల్ పవర్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 85. | ఛట్టిబరియతు | నేషనల్ థర్మల్ పవర్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |

| | | | |
|---|---|---|---|
| 86. | ఛట్టి బరియతు సౌత్ | నేషనల్ థర్మల్ పవర్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 87. | బ్రాహ్మిణి | నేషనల్ థర్మల్ పవర్ లిమిటెడ్ + కోల్ ఇండియా లిమిటెడ్ జెవి. | ఝార్ఖండ్ |
| 88. | చిక్‌రో పట్‌సిమాల్ | నేషనల్ థర్మల్ పవర్ లిమిటెడ్ + కోల్ ఇండియా లిమిటెడ్ జెవి. | ఝార్ఖండ్ |
| 89. | పచ్వారా సెంట్రల్ | పంజాబ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ | ఝార్ఖండ్ |
| 90. | మహల్ | రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 91. | తెనుఘాట్–జిర్కి | రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 92. | బుండు | రుంగ్తా మైన్స్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 93. | మెడ్‌నిరాయ్ | రుంగ్తా మైన్స్ లిమిటెడ్, కోహినూర్ స్టీల్ (పి) లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 94. | చోరితాండ్ తిలియయా | రుంగ్తా మైన్స్ లిమిటెడ్, సన్‌ఫ్లాగ్ ఐరన్ మరియు స్టీల్స్ కంపెనీ లిమిటెడ్. | ఝార్ఖండ్ |
| 95. | శీతనాల | స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 96. | గణేష్‌పూర్ | టాటా స్టీల్ లిమిటెడ్, ఆధునిక్ థర్మల్ ఎనర్జీ | ఝార్ఖండ్ |
| 97. | బదాం | తెనుఘాట్ విద్యుత్ నిగం లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 98. | రాజ్‌బార్ ఇ&డి | తెనుఘాట్ విద్యుత్ నిగం లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 99. | గొండుల్‌పరా | తెనుఘాట్ విద్యుత్ నిగం లిమిటెడ్ దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ | ఝార్ఖండ్ |
| 100. | కోట్రే–బసంత్‌పూర్ | టాటా ఐరన్ మరియు స్టీల్ కంపెనీ లిమిటెడ్, (ఇప్పుడు టాటా స్టీల్ లిమిటెడ్) | ఝార్ఖండ్ |
| 101. | పాచ్‌మో | టాటా ఐరన్ మరియు స్టీల్ కంపెనీ లిమిటెడ్, (ఇప్పుడు టాటా స్టీల్ లిమిటెడ్) | ఝార్ఖండ్ |
| 102. | లోహారి | ఉషా మార్టిన్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 103. | కథౌటియా | ఉషా మార్టిన్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 104. | పచ్వారా నార్త్ | వెస్ట్ బెంగాల్ పవర్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (డబ్ల్యుబిపిడిసిఎల్) | ఝార్ఖండ్ |
| 105. | సులియారి | ఆంధ్రప్రదేశ్ మినరల్ అభివృద్ధి కార్పొరేషన్ | మధ్యప్రదేశ్ |
| 106. | బిక్రం | బిర్లా కార్పొరేషన్ లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |
| 107. | గోటిటోరియా (ఈస్ట్) | బిఎల్‌ఏ ఇండస్ట్రీస్ లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |
| 108. | గోటిటోరియా (వెస్ట్) | బిఎల్‌ఏ ఇండస్ట్రీస్ లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |
| 109. | మహాన్ | ఎస్సార్ పవర్ లిమిటెడ్, హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |
| 110. | మాండ్లనార్త్ | జైప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |
| 111. | ఉర్తాన్ నార్త్ | జిందాల్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్ మోనెట్ ఇస్పాత్ మరియు ఎనర్జీ లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |

| | | | |
|---|---|---|---|
| 112. | ఘెస్గోరా-బి/రుద్రపురి | కమల్ స్పాంజ్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్ రేవతి సిమెంట్ పి. లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |
| 113. | అమేలియా | మధ్యప్రదేశ్ స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ | మధ్యప్రదేశ్ |
| 114. | అమేలియా (నార్త్) | మధ్యప్రదేశ్ స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ | మధ్యప్రదేశ్ |
| 115. | మాండ్ల (సౌత్) | మధ్యప్రదేశ్ స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |
| 116. | డోంగేరితాల్-II | మధ్యప్రదేశ్ స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంపిఎస్ఎంసి) | మధ్యప్రదేశ్ |
| 117. | మర్కిబర్కా | మధ్యప్రదేశ్ స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ (ఎంపిఎస్ఎంసి) | మధ్యప్రదేశ్ |
| 118. | సెమారియా /పిపారియా | మధ్యప్రదేశ్ స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ (ఎంపిఎస్ఎంసి) | మధ్యప్రదేశ్ |
| 119. | బిచార్పూర్ | మధ్యప్రదేశ్ స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంపిఎస్ఎంసి) | మధ్యప్రదేశ్ |
| 120. | టాండ్సి-III మరియు టాండ్సి-III (ఎక్స్టెన్షన్) | మిడ్ఈస్ట్ ఇంటిగ్రేటెడ్ స్టీల్స్ లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |
| 121. | సహపూర్ ఈస్ట్ | నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ | మధ్యప్రదేశ్ |
| 122. | సహపూర్ వెస్ట్ | నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ | మధ్యప్రదేశ్ |
| 123. | మారా-2 మహాన్ | ఢిల్లీ వారి ఎన్సిటి, ఢిల్లీ, హర్యానా పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, (హెచ్పిజిసిఎల్) | మధ్యప్రదేశ్ |
| 124. | సియాల్ ఘోగ్రి | ప్రిస్మ్ సిమెంట్ లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |
| 125. | బ్రహ్మపురి | పుష్ప్ స్టీల్ మరియు మైనింగ్ లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |
| 126. | రావన్వరా నార్త్ | ఎస్కెఎస్ ఇస్పాత్ లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |
| 127. | బందేర్ | ఏఎంఆర్ ఐరన్ మరియు స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్, సెంచురీ టెక్స్ టైల్స్ మరియు ఇండస్ట్రీస్ లిమిటెడ్, జె.కె. సిమెంట్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 128. | మర్కి మంగ్లి-I | బి.ఎస్. ఇస్పాత్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 129. | టక్లి-జెన-బెల్లోరా (నార్త్) మరియు టక్లి-జెన-బెల్లోరా (సౌత్) | సెంట్రల్ కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అండ్ లాయడ్స్ మెటల్స్ మరియు ఇంజనీరింగ్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 130. | దహెగాన్/ మకర్ధ్ హోక్రా-IV | ఐఎస్టి స్టీల్ మరియు పవర్ లిమిటెడ్, గుజరాత్ అంబుజా సెమెంట్ లిమిటెడ్, లఫర్గే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 131. | గోండ్ఖరి | మహారాష్ట్ర సీమ్లెస్ లిమిటెడ్, ధరివాల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (పి) లిమిటెడ్, కేశోరామ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 132. | మర్కి-జరి-జమాని-అడ్కోలి | మహారాష్ట్ర స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 133. | లోహర్ (ఈస్ట్) | ముర్లి ఇండస్ట్రీస్ లిమిటెడ్, గ్రేస్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 134. | ఖప్ప మరియు ఎక్స్టెన్షన్ | సన్ఫ్లాగ్ ఐరన్ మరియు స్టీల్ లిమిటెడ్ దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్ | మహారాష్ట్ర |

| | | | |
|---|---|---|---|
| 135. | లోహర్ వెస్ట్ ఎక్స్‌టెన్షన్ | అదాని పవర్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 136. | వరోరా వెస్ట్ (నార్త్) | భాటియా ఇంటర్నేషనల్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 137. | కోసర్ డోంగెర్‌గాన్ | ఛమన్ మెటాలిక్స్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 138. | వరోరా (వెస్ట్) సదరన్ పార్ట్ | ఫీల్డ్ మైనింగ్ మరియు ఇస్పాత్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 139. | చినోరా | ఫీల్డ్ మైనింగ్ మరియు ఇస్పాత్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 140. | మజ్రా | గోండ్వానా ఇస్పాత్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 141. | నేరడ్ మాలేగావ్ | గుప్తా మెటాలిక్స్ మరియు పవర్ లిమిటెడ్, గుప్తా కోల్‌ఫీల్డ్స్ మరియు వాషరీస్ లిమిటెడ్. | మహారాష్ట్ర |
| 142. | బరాంజ్ –I | కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (కెపిసిఎల్) | మహారాష్ట్ర |
| 143. | బరాంజ్ –II | కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (కెపిసిఎల్) | మహారాష్ట్ర |
| 144. | బరాంజ్ –III | కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (కెపిసిఎల్) | మహారాష్ట్ర |
| 145. | బరాంజ్ –IV | కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (కెపిసిఎల్) | మహారాష్ట్ర |
| 146. | కిలోని | కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (కెపిసిఎల్) | మహారాష్ట్ర |
| 147. | మనోరా డీప్ | కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (కెపిసిఎల్) | మహారాష్ట్ర |
| 148. | అగర్‌జారి | మహారాష్ట్ర స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఎస్ఎంసిఎల్) | మహారాష్ట్ర |
| 149. | వరోరా | మహారాష్ట్ర స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఎస్ఎంసిఎల్) | మహారాష్ట్ర |
| 150. | భండక్ వెస్ట్ | శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 151. | మర్కి మంగ్లి–II | శ్రీ వీరంగన స్టీల్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 152. | మర్కి మంగ్లి–III | శ్రీ వీరంగన స్టీల్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 153. | మర్కి మంగ్లి–IV | శ్రీ వీరంగన స్టీల్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 154. | బెల్గావ్ | సన్‌ఫ్లాగ్ ఐరన్ మరియు స్టీల్ కంపెనీ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 155. | మందాకిని బి | అస్సాం మినరల్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, మేఘాలయ మినరల్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్, తమిళనాడు ఎలక్ట్రిసిటీ బోర్డ్, ఒడిషా మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ | ఒడిషా |
| 156. | న్యూ పాత్రపరా | భూషణ్ స్టీల్ మరియు స్ట్రిప్స్ లిమిటెడ్, ఆధునిక్ మెటాలిక్స్ లిమిటెడ్, దీపక్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్, ఆధునిక్ కార్పొరేషన్ లిమిటెడ్, ఒడిషా స్పాంజ్ ఐరన్ లిమిటెడ్, ఎస్ఎంసి పవర్ జనరేషన్ లిమిటెడ్, శ్రీ మెటాలిక్స్ లిమెటెడ్, వీసా స్టీల్ లిమిటెడ్ | ఒడిషా |
| 157. | బిజాహన్ | భూషణ్ లిమిటెడ్, శ్రీ మహావీర్ ఫెర్రో అల్లాయస్ ప్రైవేట్ లిమిటెడ్ | ఒడిషా |

| | | | |
|---|---|---|---|
| 158. | జంఖాని | భూషణ్ లిమిటెడ్ | ఒడిషా |
| 159. | నైని | గుజరాత్ మినరల్ అభివృద్ధి కార్పొరేషన్, పుదుచ్చేరి ఇండస్ట్రియల్ ప్రమోషన్ అభివృద్ధి మరియు పెట్టుబడి కార్పొరేషన్ లిమిటెడ్ | ఒడిషా |
| 160. | మహానది | గుజరాత్ స్టేట్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ లిమిటెడ్, మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ | ఒడిషా |
| 161. | మచ్చకాట | గుజరాత్ స్టేట్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ లిమిటెడ్, మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ | ఒడిషా |
| 162. | తాల్‌బిరా–I | హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ | ఒడిషా |
| 163. | రాంచాంది ప్రమోషన్ బ్లాక్ | జిందాల్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్ | ఒడిషా |
| 164. | ఉత్కల్ బి–1 | జిందాల్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్ | ఒడిషా |
| 165. | బైతర్ని వెస్ట్ | కేరళ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్, ఒడిషా హైడ్రో పవర్ కార్పొరేషన్, గుజరాత్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ | ఒడిషా |
| 166. | తాల్‌బిరా–II మరియు III | మహానది కోల్‌ఫీల్డ్ లిమిటెడ్, (ఎంసిఎల్), నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్, హిండాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ | ఒడిషా |
| 167. | ఉత్కల్–ఎ | మహానది కోల్‌ఫీల్డ్ లిమిటెడ్ (ఎంసిఎల్) జెఎస్‌డబ్ల్యు స్టీల్స్ లిమిటెడ్, జిందాల్ థర్మల్ పవర్ కంపెనీ లిమిటెడ్, జిందాల్ స్టెయిన్‌లెస్ స్టీల్స్ లిమిటెడ్, శ్యాం డిఆర్ఐ లిమిటెడ్ | ఒడిషా |
| 168. | ఉత్కల్–బి2 | మోనెట్ ఇస్పాత్ లిమిటెడ్ | ఒడిషా |
| 169. | మందాకిని | మోనెట్ ఇస్పాత్ ఎనర్జీ లిమిటెడ్, జిందాల్ ఫోటో లిమిటెడ్, టాటాపవర్ కంపెనీ లిమిటెడ్ | ఒడిషా |
| 170. | ఉత్కల్ 'ఇ' | నేషనల్ అల్యూమినియం కార్పొరేషన్ | ఒడిషా |
| 171. | దులంగా | నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ | ఒడిషా |
| 172. | ఉత్కల్–డి | ఒడిషా మైనింగ్ కార్పొరేషన్ | ఒడిషా |
| 173. | నావేగాన్ తెలిసాహి | ఒడిషా మైనింగ్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ మినరల్ అభివృద్ధి (ఏపిఎండిసి) | ఒడిషా |
| 174. | మనోహర్‌పూర్ | ఒడిషా పవర్ జెనరేషన్ కార్పొరేషన్ | ఒడిషా |
| 175. | దీప్‌సేడే మనోహర్‌పూర్ | ఒడిషా పవర్ జెనరేషన్ కార్పొరేషన్ | ఒడిషా |
| 176. | రాధికాపూర్ (వెస్ట్) | రుంగ్తామైన్స్ లిమిటెడ్, ఓసిఎల్ ఇండియా లిమిటెడ్, ఓసియన్ ఇస్పాత్ లిమిటెడ్ | ఒడిషా |

| | | | |
|---|---|---|---|
| 177. | రామ్‌పియా | స్టెర్‌లైట్ ఎనర్జీ లిమిటెడ్ (ఐపిపి), జిఎంఆర్ ఎనర్జీ లిమిటెడ్ (ఐపిపి), ఆర్సెలార్ మిట్టల్ ఇండియా లిమిటెడ్ (సిపిపి), ల్యాంకో గ్రూప్ లిమిటెడ్ (ఐపిపి), నవభారత్ పవర్ ప్రయివేట్ లిమిటెడ్ (ఐపిపి) రిలయన్స్ ఎనర్జీ లిమిటెడ్ (ఐపిపి) | ఒడిషా |
| 178. | దీప్ స్పిడే రాంపియా యొక్క దీప్పిడే. | స్టెర్‌లైట్ ఎనర్జీ లిమిటెడ్ (ఐపిపి), జిఎంఆర్ ఎనర్జీ (ఐపిపి) ఆర్సెలార్ మిట్టల్ ఇండియా లిమిటెడ్ (సిపిపి), ల్యాంకో గ్రూప్ లిమిటెడ్ (ఐపిపి) నవభారత్ పవర్ ప్రయివేట్ లిమిటెడ్ (ఐపిపి), రిలయన్స్ ఎనర్జీ లిమిటెడ్ (ఐపిపి) | ఒడిషా |
| 179. | అర్కపాల్ శ్రీరాంపూర్ (నార్త్) | స్ట్రేటజిక్ ఎనర్జీ టెక్నాలజీ సిస్టమ్స్ లిమిటెడ్ (ఎస్ఇటిఎస్ఎల్) | ఒడిషా |
| 180. | రాధికాపూర్ (ఈస్ట్) | టాటా స్పాంజ్ ఐరన్ లిమిటెడ్, స్కా ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఎస్‌పిఎస్ స్పాంజ్ ఐరన్ లిమిటెడ్, | ఒడిషా |
| 181. | చెండిపడ | ఉత్తర్‌ప్రదేశ్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ లిమిటెడ్, ఛత్తీస్‌ఘడ్ మినరల్ అభివృద్ధి కార్పోరేషన్ లిమిటెడ్, మహారాష్ట్ర స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్. | ఒడిషా |
| 182. | చెండిపడ-II | ఉత్తర్‌ప్రదేశ్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ లిమిటెడ్, ఛత్తీస్‌ఘడ్ మినరల్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్, మహారాష్ట్ర స్టేట్ పవర్ జనరేషన్ కార్పోరేషన్ లిమిటెడ్. | ఒడిషా |
| 183. | ఉత్కల్-సి | ఉత్కల్ కోల్ లిమిటెడ్ (ఇదివరకు ఐసిసిఎల్) | ఒడిషా |
| 184. | బీహారీనాథ్ | బంకుర డీఆర్ఐ మైనింగ్ మాన్యుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రయివేటు లిమిటెడ్ | వెస్ట్ బెంగాల్ |
| 185. | అండాళ్ ఈస్ట్ | భూషణ్ స్టీల్ లిమిటెడ్, జై బాలాజీ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రష్మీ సిమెంట్ లిమిటెడ్ | వెస్ట్ బెంగాల్ |
| 186. | బర్జోరా (నార్త్) | దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ | వెస్ట్ బెంగాల్ |
| 187. | కాగ్రా జోయ్‌దేవ్ | దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ | వెస్ట్ బెంగాల్ |
| 188. | కాస్టా (ఈస్ట్) | దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ | వెస్ట్ బెంగాల్ |
| 189. | గౌరంగ్ధి ఏబిసి | హిమాచల్ ఇఎంటిఏ పవర్ లిమిటెడ్, జెఎస్‌డబ్ల్యు స్టీల్ లిమిటెడ్ | వెస్ట్ బెంగాల్ |
| 190. | మొయ్‌రా-మధుజూరే | రామ్‌సరూప్ లాహ్ ఉద్యోగ్ లిమిటెడ్, అధునిక్ కార్పొరేషన్ లిమిటెడ్, ఉత్తమ్ గల్వ స్టీల్స్ లిమిటెడ్, హౌరా గ్యాసెస్ లిమిటెడ్, వికాస్ మెటల్ మరియు పవర్ లిమిటెడ్ ఏసిసి లిమిటెడ్ | వెస్ట్ బెంగాల్ |

| | | | |
|---|---|---|---|
| 191. | శారీసటోల్లీ | కలకత్తా ఎలక్ట్రిసిటీ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్ | వెస్ట్ బెంగాల్ |
| 192. | అర్ధాగ్రామ్ | సోవా ఇస్పాత్ లిమిటెడ్, జై బాలాజీ స్పాంజ్ లిమిటెడ్ | వెస్ట్ బెంగాల్ |
| 193. | తారా (వెస్ట్) | వెస్ట్ బెంగాల్ పవర్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (డబ్ల్యుబిపిడిసిఎల్) | వెస్ట్ బెంగాల్ |
| 194. | గంగారామ్‌చక్ | వెస్ట్ బెంగాల్ పవర్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (డబ్ల్యుబిపిడిసిఎల్) | వెస్ట్ బెంగాల్ |
| 195. | బర్జోరా | వెస్ట్ బెంగాల్ పవర్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (డబ్ల్యుబిపిడిసిఎల్) | వెస్ట్ బెంగాల్ |
| 196. | గంగారామ్ చక్-భాదులియా | వెస్ట్ బెంగాల్ పవర్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (డబ్ల్యుబిపిడిసిఎల్) | వెస్ట్ బెంగాల్ |
| 197. | తారా (ఈస్ట్) | వెస్ట్ బెంగాల్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ | వెస్ట్ బెంగాల్ |
| 198. | జగన్నాథ్‌పూర్ బి | వెస్ట్ బెంగాల్ మినరల్ డెవలెప్‌మెంట్ మరియు ట్రేడింగ్ కార్పొరేషన్ | వెస్ట్ బెంగాల్ |
| 199. | సీతారాంపూర్ | వెస్ట్ బెంగాల్ మినరల్ డెవలెప్‌మెంట్ మరియు ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ | వెస్ట్ బెంగాల్ |
| 200. | ట్రాన్స్ దామోదర్ | వెస్ట్ బెంగాల్ మినరల్ డెవలెప్‌మెంట్ మరియు ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ | వెస్ట్ బెంగాల్ |
| 201. | ఇచ్ఛాపూర్ | వెస్ట్ బెంగాల్ మినరల్ డెవలెప్‌మెంట్ మరియు ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ | వెస్ట్ బెంగాల్ |
| 202. | కుల్తి | వెస్ట్ బెంగాల్ మినరల్ డెవలెప్‌మెంట్ మరియు ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ | వెస్ట్ బెంగాల్ |
| 203. | జగన్నాథ్‌పూర్-ఏ | వెస్ట్ బెంగాల్ మినరల్ డెవలెప్‌మెంట్ మరియు ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ | వెస్ట్ బెంగాల్ |
| 204. | ఈస్ట్ డమోగోరియ (కళ్యాణేశ్వరి) | వెస్ట్ బెంగాల్ పవర్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (డబ్ల్యుబిపిడిసిఎల్) | వెస్ట్ బెంగాల్ |

## అనుసూచి-II
## (3(1)(క్యు) పరిచ్ఛేదమును చూడుము)

| వరుస సంఖ్య | బొగ్గు గని/బ్లాకు పేరు | లోగడ కేటాయింపు పొందినవారిపేరు | బొగ్గు గని/బ్లాకు ఉన్న రాష్ట్రము |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | నమ్‌చిక్ నమ్‌పుక్ | అరుణాచల్‌ప్రదేశ్ మినరల్ అభివృద్ధి మరియు ట్రేడింగ్ కార్పొరేషన్ | అరుణాచల్‌ప్రదేశ్ |
| 2. | గరె-పాల్మ-IV/4 | జైశ్వాల్ నెకో లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 3. | గరె-పాల్మ-IV/2 | జిందాల్ పవర్ లిమిటెడ్ (ఇప్పుడు జిందాల్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్) | ఛత్తీస్‌గఢ్ |
| 4. | గరె-పాల్మ-IV/3 | జిందాల్ పవర్ లిమిటెడ్ (ఇప్పుడు జిందాల్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్) | ఛత్తీస్‌గఢ్ |
| 5. | గరె-పాల్మ-IV/1 | జిందాల్ స్ట్రిప్స్ లిమిటెడ్ (ఇప్పుడు జిందాల్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్) | ఛత్తీస్‌గఢ్ |
| 6. | గరె-పాల్మ-IV/5 | మోనెట్ ఇస్పాత్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 7. | ఛోటియా | ప్రకాష్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 8. | గరె-పాల్మ-IV/7 | రాయ్‌పూర్ అల్లాయస్ మరియు స్టీల్ లిమిటెడ్ (ఇప్పుడు శార్దా ఎనర్జీ మరియు మినరల్ లిమిటెడ్) | ఛత్తీస్‌గఢ్ |
| 9. | పర్సా ఈస్ట్ | రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌ఆర్‌వియుఎన్‌ఎల్) | ఛత్తీస్‌గఢ్ |
| 10. | కాంటాబాసన్ | రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌ఆర్‌వియుఎన్‌ఎల్) | ఛత్తీస్‌గఢ్ |
| 11. | పర్బత్‌పూర్-సెంట్రల్ | ఎలక్ట్రో స్టీల్ క్యాస్టింగ్స్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 12. | టోకిసూద్ నార్త్ | జివికె పవర్ (గోవింద్వాల్ సాహెబ్) లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 13. | పచ్వారా సెంట్రల్ | పంజాబ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ | ఝార్ఖండ్ |
| 14. | కతేతియా | ఉషా మార్టిన్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 15. | పచ్వారా నార్త్ | వెస్ట్ బెంగాల్ పవర్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (డబ్ల్యుబిపిడిసిఎల్) | ఝార్ఖండ్ |
| 16. | గోటిటోరియా (ఈస్ట్) | బిఎల్‌ఏ ఇండస్ట్రీస్ లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |
| 17. | గోటిటోరియా (వెస్ట్) | బిఎల్‌ఏ ఇండస్ట్రీస్ లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |
| 18. | మాండ్ల (నార్త్) | జై ప్రకాష్ అసోసియేట్స్ | మధ్యప్రదేశ్ |
| 19. | అమేలియా (నార్త్) | మధ్యప్రదేశ్ స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ | మధ్యప్రదేశ్ |
| 20. | బిచార్‌పూర్ | మధ్యప్రదేశ్ స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంపిఎస్‌ఎంసి) | మధ్యప్రదేశ్ |

| | | | |
|---|---|---|---|
| 21. | సియాల్‌ఘోగ్రి | ప్రిస్మ్ సిమెంట్ లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |
| 22. | మర్కిమంగ్లి-I | బి.ఎస్ ఇస్పాత్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 23. | బరాంజ్-I | కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (కెపిసిఎల్) | మహారాష్ట్ర |
| 24. | బరాంజ్-II | కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (కెపిసిఎల్) | మహారాష్ట్ర |
| 25. | బరాంజ్-III | కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (కెపిసిఎల్) | మహారాష్ట్ర |
| 26. | బరాంజ్-IV | కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (కెపిసిఎల్) | మహారాష్ట్ర |
| 27. | కిలోని | కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (కెపిసిఎల్) | మహారాష్ట్ర |
| 28. | మనోరాదీప్ | కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (కెపిసిఎల్) | మహారాష్ట్ర |
| 29. | మర్కిమంగ్లి-II | శ్రీ వీరాంగన స్టీల్స్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 30. | మర్కిమంగ్లి-III | శ్రీ వీరాంగన స్టీల్స్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 31. | బెల్గావ్ | సన్‌ఫ్లాగ్ ఐరన్ మరియు స్టీల్ కం. లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 32. | తాల్‌బిరా-I | హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ | ఒడిషా |
| 33. | బర్జోరా (నార్త్) | దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ | వెస్ట్ బెంగాల్ |
| 34. | కగ్రాజోయ్‌దేవ్ | దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ | వెస్ట్ బెంగాల్ |
| 35. | సరిసతొల్లి | కలకత్తా ఎలక్ట్రిసిటీ సప్లయ్ కార్పొరేషన్ లిమిటెడ్ | వెస్ట్ బెంగాల్ |
| 36. | అర్ధాగ్రామ్ | సోవా ఇస్పాత్ లిమిటెడ్, జై బాలాజీ స్పాంజ్ లిమిటెడ్ | వెస్ట్ బెంగాల్ |
| 37. | తారా (వెస్ట్) | వెస్ట్ బెంగాల్ పవర్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (డబ్ల్యుబిపిడిసిఎల్) | వెస్ట్ బెంగాల్ |
| 38. | గంగారామ్‌చక్ | వెస్ట్ బెంగాల్ పవర్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (డబ్ల్యుబిపిడిసిఎల్) | వెస్ట్ బెంగాల్ |
| 39. | బర్జోరా | వెస్ట్ బెంగాల్ పవర్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (డబ్ల్యుబిపిడిసిఎల్) | వెస్ట్ బెంగాల్ |
| 40. | గంగారామ్‌చక్ - భాదులియా | వెస్ట్ బెంగాల్ పవర్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ భాదులియా (డబ్ల్యుబిపిడిసిఎల్) | వెస్ట్ బెంగాల్ |
| 41. | తారా (ఈస్ట్) | వెస్ట్ బెంగాల్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ | వెస్ట్ బెంగాల్ |
| 42. | ట్రాన్స్ దామోదర్ | వెస్ట్ బెంగాల్ మినరల్ అభివృద్ధి మరియు ట్రేడింగు కార్పొరేషన్ లిమిటెడ్ (డబ్ల్యుబిపిడిసిఎల్) | వెస్ట్ బెంగాల్ |

## అనుసూచి-III
## (3(1)(ఆర్) పరిచ్ఛేదమును చూడుము)

| వరుస సంఖ్య | బొగ్గు గని/బ్లాకు పేరు | లోగడ కేటాయింపు పొందిన వారి పేరు | బొగ్గు గని/బ్లాకు ఉన్న రాష్ట్రము |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | దుర్గాపూర్-II/ తరైమార్ | భారత అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 2. | దుర్గాపూర్-II/ సార్యా | డిబి పవర్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 3. | గరె-పాల్మ సెక్టార్-III | గోవా ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ | ఛత్తీస్‌గఢ్ |
| 4. | గరె-పాల్మ-IV/8 | జైస్వాల్ నెకో లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 5. | తలైపాలి | నేషనల్ థర్మల్ పవర్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 6. | ఛట్టి బరియాతు | నేషనల్ థర్మల్ పవర్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 7. | మహాన్ | ఎస్సార్ పవర్ లిమిటెడ్, హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |
| 8. | మాండ్ల సౌత్ | మధ్యప్రదేశ్ స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ | మధ్యప్రదేశ్ |
| 9. | డోంగేరితాల్-2 | మధ్యప్రదేశ్ స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంపిఎస్ఎంసి) | మధ్యప్రదేశ్ |
| 10. | కోసర్ డోంగెర్‌గావ్ | ఛమన్ మెటాలిక్స్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 11. | నేరెడ్ మాలెగావ్ | గుప్తామెటాలిక్స్ మరియు పవర్ లిమిటెడ్, గుప్తా కోల్‌ఫీల్డ్స్ మరియు వాషరీష్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 12. | మర్కి మంగ్లి-IV | శ్రీ వీరాంగన స్టీల్ లిమిటెడ్ | మహారాష్ట్ర |
| 13. | జంఖాని | భూషన్ లిమిటెడ్ | ఒడిషా |
| 14. | ఉత్కల్‌బి 1 | జిందాల్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్ | ఒడిషా |
| 15. | ఉత్కల్‌బి 2 | మోనెట్ ఇస్పాత్ లిమిటెడ్ | ఒడిషా |
| 16. | మందాకిని | మోనెట్ ఇస్పాత్ ఎనర్జీ లిమిటెడ్, జిందాల్ ఫోటో లిమిటెడ్, టాటా పవర్ కంపెనీ లిమిటెడ్ | ఒడిషా |
| 17. | ఉత్కల్-సి | ఉత్కల్ కోల్ లిమిటెడ్ (ఇదివరకు ఐసిసిఎల్) | ఒడిషా |
| 18. | బ్రిందా | అభిజీత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 19. | ససాయ్ | అభిజీత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 20. | మెరల్ | అభిజీత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 21. | మొయిత్రా | జైస్వాల్ నెకో లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 22. | జిత్‌పూర్ | జిందాల్ స్టీల్ మరియు పవర్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |

| | | | |
|---|---|---|---|
| 23. | రోహ్నా | జెఎస్‌డబ్ల్యు స్టీల్ లిమిటెడ్, భూషణ్ పవర్ మరియు స్టీల్ లిమిటెడ్, జై బాలాజీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 24. | దుమ్రి | నీలాచల్ ఐరన్ మరియు పవర్ లిమిటెడ్, బజ్‌రంగ్ ఇస్పాత్ ప్రైవేటు లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 25. | కెరండారి | నేషనల్ థర్మల్ పవర్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 26. | సితనాల | స్టీల్ అథారిటీఆఫ్ ఇండియా లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 27. | గణేష్‌పూర్ | టాటాస్టీల్ లిమిటెడ్, ఆధునిక్ థర్మల్ ఎనర్జి | ఝార్ఖండ్ |
| 28. | బాదమ్ | తెనుఘాట్ విద్యుత్ నిగమ్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 29. | తార | ఛత్తీస్‌గఢ్ మినరల్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ | ఛత్తీస్‌గఢ్ |
| 30. | లోహారి | ఉషా మార్టిన్ లిమిటెడ్ | ఝార్ఖండ్ |
| 31. | దులంగా | నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ | ఒడిషా |
| 32. | మనోహర్‌పూర్ | ఒడిషా పవర్ జనరేషన్ కార్పొరేషన్ | ఒడిషా |

# అనుసూచి - IV
## (28వ పరిచ్ఛేదము చూడుము)
## భాగము - ఏ
## బొగ్గు గనుల (జాతీయాకరణ) చట్టము, 1973
## (1973లో 26వది)

1. బొగ్గు గనుల (జాతీయాకరణ) చట్టము, 1973 (ఇందులో ప్రధాన చట్టము అని పేర్కొనబడు) యొక్క 1ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో "పరిచ్ఛేదము 3" అను పదము మరియు అంకె తరువాత "పరిచ్ఛేదము 3ఏ" అను పదము మరియు అంకెను చొప్పించవలెను. 1ఏ పరిచ్ఛేదపు సవరణ.

2. ప్రధాన చట్టము యొక్క 3వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను; అదేదనగా:- కొత్తగా 3ఏ పరిచ్ఛేదమును చొప్పించుట.

3ఏ. (1) ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికీ,- కంపెనీ మరియు ఇతరులచే గని త్రవ్వక కార్యకలాపము.

(ఏ) ఒక ప్రభుత్వ కంపెనీ లేదా కార్పొరేషను లేదా అట్టి కంపెనీ లేదా కార్పొరేషనుచే లేదా కేంద్ర ప్రభుత్వము లేదా రాష్ట్ర ప్రభుత్వము మధ్య సందర్భాన్నిబట్టి ఏర్పాటు చేయబడిన ఒక జాయింటు వెంచరు కంపెనీ లేదా భారతదేశములో నిగమిత మొనర్చబడిన ఏదేని ఇతర కంపెనీ; లేదా

(బి) రెండు లేక అంతకంటే ఎక్కువ కంపెనీలచే ఏర్పాటు చేయబడిన ఒక కంపెనీ లేదా ఒక జాయింట్ వెంచర్ కంపెనీగా ఉండిన ఎవరేని వ్యక్తి బొగ్గును కనుగొనడానికి లైసెన్సు లేదా సందర్భాన్నిబట్టి గని కౌలును అనుసరించి సొంత వినియోగము, అమ్మకము లేదా ఇతర ప్రయోజనము కొరకు ఏదేని రూపంలో భారతదేశంలో బొగ్గు గని త్రవ్వకపు కార్యకలాపములను నిర్వహించవచ్చును.

(2) కేంద్ర ప్రభుత్వము, సమన్వయ మరియు వైజ్ఞానిక అభివృద్ధి మరియు దేశంలో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా బొగ్గు వనరుల వినియోగము జరిగేలా చూడడానికి గాను అట్టి బొగ్గు గనులను వ్యవస్థీకరించే దృష్టితో ఈ క్రింది వాటిని ఆయా సమయాలలో విహితపరచవచ్చును-

(i) బొగ్గు గనులు లేదా బొగ్గును కలిగివున్న ప్రదేశములు వాటి ఉనికి;

(ii) బొగ్గు గని లేదా బొగ్గును కలిగివున్న ప్రదేశముల కనీస పరిమాణం;

(iii) అట్టి ఇతర షరతులు

- ఇవి ప్రభుత్వ అభిప్రాయములో, బొగ్గు గని త్రవ్వక కార్యకలాపములు లేదా ఒక కంపెనీచే అమ్మకం కొరకు గని త్రవ్వకము నిమిత్తం అవసరము కావచ్చును.

**విశదీకరణ :** ఈ పరిచ్ఛేదమునకు సంబంధించినంత వరకు "కంపెనీ" అనగా కంపెనీల చట్టము, 2013లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (20)లో నిర్వచించబడిన కంపెనీ అని అర్థము. 2013లోని 18వది.

3. ప్రధాన చట్టము యొక్క 34వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (ఎ) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా:- 34వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(ఎఎ) బొగ్గు గనులు లేదా బొగ్గును కలిగివున్న ప్రదేశములు వాటి ఉనికి, బొగ్గు గని లేదా బొగ్గును కలిగివున్న ప్రదేశముల కనీస పరిమాణం, మరియు 3ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ఒక కంపెనీచే అమ్మకము కొరకు గని త్రవ్వకముతో సహా బొగ్గు గని త్రవ్వకపు కార్యకలాపముల నిమిత్తం అవసరమగునట్టి ఇతర షరతులు.".

## భాగము - బీ

## గనులు మరియు ఖనిజముల (అభివృద్ధి మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 1957

## (1957లోని 67వది)

1. గనులు మరియు ఖనిజముల (అభివృద్ధి మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 1957 (ఇందులో ప్రధాన చట్టముగా పేర్కొనబడు)లో 11ఏ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది పరిచ్ఛేదమును ఉంచవలెను, అదేదనగా:- 11ఏ పరిచ్ఛేదమునకు బదులు కొత్త పరిచ్ఛేదమును ఉంచుట.

'11.ఏ (1) ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వము బొగ్గు లేదా లిగ్నైటును కలిగివున్న ఏదేని ప్రదేశమునకు సంబంధించి ముందుగా వెళ్ళి భూపరిశీలన అనుమతి, బొగ్గును కనుగొనడానికి లైసెన్సును లేదా గని కౌలును మంజూరు చేయు నిమిత్తము విహితపరచబడునట్టి షరతులు, నిబంధనలపై పోటీ వేలంపాటతో వేలం వేయడం ద్వారా ఏవేని క్రింది కంపెనీలను ఎంపిక చేయవచ్చును, అవేవనగా:- ముందుగా వెళ్ళి భూపరిశీలన అనుమతి, బొగ్గును కనుగొనడానికి లైసెన్సు లేదా గని కౌలు మంజూరు.

(ఎ) ఒక ప్రభుత్వ కంపెనీ లేదా కార్పొరేషను లేదా అట్టి కంపెనీ లేక కార్పొరేషనుచే లేదా కేంద్ర ప్రభుత్వము లేక రాష్ట్ర ప్రభుత్వము మధ్య సందర్భాన్నిబట్టి ఏర్పాటు చేయబడిన ఒక జాయింట్ వెంచర్ కంపెనీ లేదా భారతదేశములో నిగమిత మొనర్చబడిన ఏదేని ఇతర కంపెనీ; లేదా

(బి) రెండు లేక అంతకంటే ఎక్కువ కంపెనీలచే ఏర్పాటు చేయబడిన ఒక కంపెనీ లేదా ఒక జాయింట్ వెంచర్ కంపెనీ.

- అవి అనుమతి, కొనుగొనడానికి లైసెన్సు లేదా గని కౌలు ప్రకారం సందర్భానుసారంగా సొంత వినియోగము, అమ్మకము లేక ఏదేని ఇతర ప్రయోజనము నిమిత్తం ఏదేని రూపంలో భారతదేశంలో బొగ్గు త్రవ్వక కార్యకలాపములను నిర్వహించును.

(2) కేంద్ర ప్రభుత్వము, సమన్వయ మరియు వైజ్ఞానిక అభివృద్ధి మరియు దేశంలో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా వనరుల వినియోగము జరిగేలా చూడడానికి గాను ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించినట్టి బొగ్గు మరియు లిగ్నైట్ గనులను వ్యవస్థీకరించే దృష్టితో ఈ క్రింది వాటిని ఆయా సమయములలో విహితపరచవచ్చును-

(i) గనులు మరియు వాటి ఉనికి వివరములు;

(ii) అట్టి గనుల కనీస పరిమాణం;

(iii) అట్టి ఇతర షరతులు,

– ఇవి ప్రభుత్వ అభిప్రాయములో, గని త్రవ్వక కార్యకలాపములు లేదా ఒక కంపెనీచే అమ్మకము కొరకు గని త్రవ్వకము నిమిత్తం అవసరము కావచ్చును.

(3) రాష్ట్ర ప్రభుత్వము ఈ పరిచ్ఛేదము క్రింద పోటీ వేలంపాటతో వేలం వేయడం ద్వారా లేక ఇతర విధంగా ఎంపిక చేయబడినట్టి కంపెనీకి బొగ్గు లేక లిగ్నైట్‌ను కలిగివున్న ఏదేని ప్రదేశమునకు సంబంధించి ముందుగా వెళ్ళి భూపరిశీలన అనుమతిని, కనుగొనడానికి లైసెన్సు లేదా గని కౌలును మంజూరు చేయవలెను:

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింద పోటీ వేలంపాటతో వేలంను బొగ్గు లేదా లిగ్నైట్‌ను కలిగివున్న ఒక ప్రదేశమునకు ఈ క్రింది సందర్భాలలో వర్తింపచేయకూడదు–

(ఎ) ఒక ప్రభుత్వ కంపెనీ లేదా కార్పొరేషను లేదా అట్టి కంపెనీ లేదా కార్పొరేషనుచే లేదా కేంద్ర ప్రభుత్వము లేక రాష్ట్ర ప్రభుత్వము మధ్య సందర్భాన్నిబట్టి ఏర్పాటు చేయబడిన ఒక జాయింట్ వెంచర్‌కు కేటాయింపు కొరకు అట్టి ప్రదేశము పర్యాలోచించబడినపుడు;

(బి) టారిఫ్ కొరకు పోటీ వేలంపాటల ఆధారంగా ఒక విద్యుత్ ప్రాజెక్టును ఇవ్వబడిన ఒక కంపెనీ లేదా కార్పొరేషనుకు కేటాయించుట కొరకు అట్టి ప్రదేశము పర్యాలోచించబడినపుడు (అల్ట్రా మెగా విద్యుత్ ప్రాజెక్టులతో సహా).

**విశదీకరణ :** ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తం "కంపెనీ" అనగా కంపెనీల చట్టము, 2013లోని 2వ పరిచ్ఛేదపు ఖండం (20)లో నిర్వచించబడిన ఒక కంపెనీ అని అర్థము. 2013లో 18వది.

2. ప్రధాన చట్టము యొక్క 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (డి)కు బదులుగా ఈ క్రింది ఖండమును ఉంచవలెను అదేదనగా:– 13వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(డి) పోటీ వేలంపాటతో వేలం వేయడానికి షరతులు మరియు నిబంధనలు, గనులు మరియు వాటి ఉనికి వివరములు అట్టి గనుల కనీస పరిమాణం మరియు 11ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) మరియు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ఒక కంపెనీచే అమ్మకము కొరకు గని తవ్వకముతో సహా బొగ్గుగని తవ్వక కార్యకలాపముల నిమిత్తం అవసరమగునట్టి ఇతర షరతులు."